Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com ఆదివారం 09 మార్చి 2025 సంపుటి :2 సంచిక: 165 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-



## అన్నగా మాటిస్తున్నా..
# కోటీశ్వరులను చేస్తా

- రాష్ట్రానికి చంద్రగ్రహణం వీడింది
- ఆడబిడ్డల ఆశీర్వాదంతో ఇందిరమ్మ పాలన వచ్చింది
- అన్ని రంగాల్లో మహిళలు సాధికారత సాధించేలా పనులు అప్పగింత
- మహిళాశక్తి సభలో సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,మార్చి8(తెలంగాణ వీణ):

ఆడబిడ్డల ఆశీర్వాదంతో తెలంగాణలో చంద్ర గ్రహణం తొలగిపోయిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి సభలో సీఎం ప్రసంగించారు. 'ఏ మార్పు కావాలని ఆడబిడ్డలు ఆశీర్వదించారో ఆ మార్పు ఇప్పుడు పరేడ్ గ్రౌండ్‌లో కనిపిస్తోందని అన్నారు.. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తేనే రాష్ట్రం 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ అవుతుందని కేబినెట్ మీటింగ్‌లో నిర్ణయించాం.

ఆడ బిడ్డలు తలచుకుంటే వన్ ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ సాధన పెద్ద కష్టం కాదని అన్నారు.. 65 లక్షల మంది స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నారు. పాఠశాలల నిర్వహణ, బడి పిల్లలకు కోటి 30లక్షల జతల యూనిఫామ్ కుట్టించే పని మహిళలకే అప్పగించాం అని వివరించారు.

# కాలిఫోర్నియా గవర్నర్ రేసులో కమలాహారిస్

కాలిఫోర్నియా,మార్చి8(తెలంగాణ వీణ):

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఓటమిపాలయిన ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ జాగా ఆమె కాలిఫోర్నియా గవర్నర్‌గా పోటీ చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు వార్తా పత్రికల్లో కథనాలు వెల్లడిస్తున్నాయి. ఇటీవల జరిగిన పలు కార్యక్రమాల్లో కాలిఫోర్నియా గవర్నర్‌గా పోటీకి సిద్ధమైనట్లు సూచనప్రాయంగా తెలిపారు. మరికొన్ని రోజుల్లో దీనిపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం గావిన్ న్యూసమ్ కాలిఫోర్నియా గవర్నర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇక, ఆమె 2028 అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని యోచిస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. దశాబ్దాలుగా కాలిఫోర్నియా వాసులు డెమోక్రట్లకే మొగ్గుచూపుతున్నారు. దీంతో ఆమె ఈ ఎన్నికల్లో పోటీకి దిగితే.. తప్పక విజయం సాధిస్తారని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ (ఆనీనిజీటె ఁసబీపూ)పై డెమోక్రటిక్ అభ్యర్థి కమలాహారిస్ పోటీ చేసి ఓడిపోయారు. అధికారం చేజిక్కించుకోవడానికి కీలకమైన స్వింగ్ రాష్ట్రలను సొంతం చేసుకుంటూ ట్రంప్ 312 ఎలక్టోరల్ ఓట్లతో విజయం సాధించగా, హారిస్ 226 ఎలక్టోరల్ ఓట్లను కైవసం చేసుకున్నారు. ఓటమి అనంతరం హారిస్ మాట్లాడుతూ.. కొన్నిసార్లు సానుకూల ఫలితాలకు సమయం పడుతుందని.. అంతేకాని గెలవలేమని కాదని పేర్కొన్నారు. స్వేచ్ఛ, న్యాయం, భవిష్యత్తు కోసం మళ్లీ నిలబడాల్సిన, నిమగ్నం కావాల్సిన సమయం ఇదేనని తన మద్దతుదారులకు పిలుపు నిచ్చారు.



# మహిళా రిజర్వేషన్ చట్టాన్ని వెంటనే అమలు చేయాలి

## మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, మార్చి8(తెలంగాణ వీణ):

మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయకపోవడంతో మహిళలు రాజకీయంగా నష్టపోతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని జనగణనతో ముడిపెట్టి కేంద్రం ఇప్పటికీ అమలు చేయడం లేదని విమర్శించారు. మహిళా రిజర్వేషన్లు అమలుకానందు వల్ల మహారాష్ట్ర, ఢిల్లీ, హర్యాన వంటి ఎన్నికలు జరిగిన రాష్ట్రాల్లో మహిళలు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. జనగణనకు బడ్జెట్‌లో నిధులు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు.

# ఎంపీల సమావేశంలో డిప్యూటీ సీఎం కీలక నిర్ణయాలు

## మొత్తం 28 అంశాలపై చర్చించి..ప్రతిపాదనలు

హైదరాబాద్,మార్చి8(తెలంగాణ వీణ):



ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన ప్రజాభవన్‌లో జరిగిన తెలంగాణ ఎంపీల సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పలు హామీలపై చర్చించిన ఎంపీలు .. కేంద్రానికి పంపేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మొత్తం 28 అంశాలపై చర్చించి ప్రతిపాదనలు రూపొందించారు. మెట్రో రెండో దశ, మూసీ రివర్ అభివృద్ధి ప్రాజెక్ట్, బేపు ఘాట్‌ను గాంధీ సరోవర్‌గా అభివృద్ధి చేయడం సహా పలు ప్రధాన అంశాలను అందులో పొందుపర్చారు. వీటికి కేంద్రం అనుమతులు, నిధులు మంజూరు చేసేలా తెలంగాణ ఎంపీలు పావులు కదపనున్నారు.

## గుజరాత్ కాంగ్రెస్‌పై
# బిజెపి ప్రభావం

సగం మంది కాంగ్రెస్ వారు బిజెపితో ములాఖత్-రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు

గాంధీనగర్,మార్చి8(తెలంగాణ వీణ):

గుజరాత్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. సగం మంది కాంగ్రెస్ నేతలు బీజేపీతో చేతులు కలిపారంటూ సొంత పార్టీ నేతలపై విరుచుకుపడ్డారు రాహుల్ గాంధీ. కాంగ్రెస్ నేతలు బీజేపీకి బీ టీంగా పని చేస్తున్నారని అయ్యారు రాహుల్ గాంధీ. బీజేపీకి బీ టీంగా పనిచేస్తున్న వాళ్ళను బయటకు పంపుతామని.. కాంగ్రెస్ లో నేతలకు కొదవలేదని అన్నారు రాహుల్. కాంగ్రెస్ నేతలు పెద్దపులి లాంటివారని.. కానీ ఎవరో వాళ్ళను గొలుసులతోబంధించారని అన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ కు 22శాతం ఓట్లు పెరిగాయని.. గుజరాత్ లో విపక్షానికి 40శాతం ఓటు బ్యాంక్ ఉందని అన్నారు. గుజరాత్ లో 30ఏళ్లుగా అధికారానికి దూరం అవ్వటానికి కార్యకర్తల దగ్గర నుంచి నాయకుల వరకు అందరి వైఫల్యమే కారణమని అన్నారు రాహుల్ గాంధీ. గుజరాత్ లో కాంగ్రెస్ అంచనాలు అందుకోలేకపోతోందని.. కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా భయంతో కానీ, సిగ్గుతో కానీ ఈ మాటలు అనడంలేదని రాహుల్ గాంధీ అన్నారు .



## రీజినల్ రింగ్‌రోడ్డుకు త్వరలోనే
# ముందడుగు



- నితిన్ గడ్కరీతో ఇప్పటికే దీనిపై చర్చించాం
- రాష్ట్రంలో 10 జాతీయ రహదారులను పూర్తి చేశాం
- ఆరాంఘర నుంచి శంషాబాద్ వరకు సిగ్నల్ ఫ్రీ రోడ్డు
- త్వరలోనే కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభిస్తారు
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

2లో.

# కరీంనగర్-తిరుపతి మధ్య రోజూ రైలు నడపండి

## రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు మంత్రి పొన్నం లేఖ

హైదరాబాద్,మార్చి8(తెలంగాణ వీణ):

తిరుమల శ్రీవారి దర్శనానికి ఉత్తర తెలంగాణ నుంచి భారీగా భక్తులు వెళ్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తిరుపతి వెళ్ళ వారి ప్రయాణికుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ నుంచి తిరుపతికి నిత్యం రైలు నడపాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు . ఈ మేరకు ఆయనకు లేఖ రాశారు. కరీంనగర్ నుంచి తిరుపతి రైలు (12762) (ఆది ,గురు) ,తిరుపతి నుంచి కరీంనగర్ (12761)(బుధ,శని) రైలు ప్రస్తుతం వారానికి రెండు సార్లు మాత్రమే నడుస్తుంది. ఈ రైలును తాను ఎంపీగా ఉన్నప్పుడు ఉత్తర తెలంగాణ ప్రజలు తిరుపతి వెళ్ళడానికి సులభతరంగా ఉంటుందని యూపీఏ ప్రభుత్వంలో ప్రారంభించడం జరిగింది. తరువాత ఈ రైలుని ప్రతిరోజూ నడిచేలా చర్యలు తీసుకోవాలని కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి గత 10 సంవత్సరాలుగా రైల్వే శాఖ మంత్రిగా మీకు , స్థానిక ఎంపీ బండి సంజయ్ కి విజ్ఞప్తి చేస్తున్నా. కరీంనగర్ నుంచి తిరుపతికి ప్రతి రోజు రైలు నడిపేలా చర్యలు తీసుకోండని మంత్రి పొన్నం కోరారు .

మొదటి పేజీ తరువాయి

# కోటీశ్వరులను చేస్తా

జిల్లా కేంద్రాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలు కేటాయించాం. సోలార్ విద్యుత్ ఉత్పత్తి మహిళా సంఘాలకు ఇచ్చాం. ఆర్టీసీలో వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులకు యజమానులు అవుతున్నారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం సీతక్క, కొండా సురేఖ పనిచేస్తున్నారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు ఉండాలని సోనియాగాంధీ కృషి చేశారు. ఇందిరను అమ్మా అన్నారు.. ఎన్టీఆర్‌ను అన్నా అన్నారు.. నన్ను రేవంతన్న అంటున్నారు. మీతో పేగుబంధం కలిగిన మీ అన్నగా మాట ఇస్తున్నా.. మిమ్మల్ని కోటీశ్వరుల్ని చేస్తా' అని సీఎం అన్నారు.గత పదేళ్లు రాష్ట్రానికి చంద్రగ్రహణం పట్టిందని.. ఇప్పుడు చంద్రగ్రహణం అంతరించడంతో తెలంగాణలో మహిళలు స్వేచ్ఛగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి పరోక్షంగా బీఆర్‌ఎస్‌పై విమర్శలు గుప్పించారు. తెలంగాణలో ఇందిరమ్మ పాలన రావాలని మహిళలు కోరుకున్నారని.. వారి కోరిక తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలన, కాంగ్రెస్ పాలన మధ్య ఉన్న తేడాను మహిళలు గమనిస్తున్నారని అన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం పదేళ్లు మహిళలను అన్ని రంగాల్లో విస్మరించిందని.. కేసీఆర్ మొదటి టర్మ్‌లో ఆయన కేబినెట్‌లో ఒక్క మహిళా కూడా లేకపోవడమే ఇందుకు నిదర్శనమని విమర్శించారు. రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించి గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. తెలంగాణలో 65 లక్షల మంది మహిళలు స్వయం సహాయ సంఘాల్లో ఉన్నారని.. రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూల్స్ నిర్వహణ వారికే అప్పగించామని తెలిపారు. గవర్నమెంట్ స్కూల్ పిల్లలకు యూనిఫామ్ కుట్టే బాధ్యతను కూడా మహిళా స్వయం సహాయ సంఘాలకే ఇచ్చామని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో ప్రతి మండలంలో మహిళా సంఘాలకు రైస్ మిల్లులు, గోడౌన్లు కట్టించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మహిళా సంఘాలు కార్పొరేట్ కంపెనీలతో పోటీ పడేలా చేస్తామని.. ఇందుకోసం ప్రతి జిల్లాలో ఇందిరా శక్తి భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు. సోలార్ ఉత్పత్తిలో అదానీ, అంబానీలతో మా ఆడబిడ్డలు పోటీపడేలా చేస్తామని పేర్కొన్నారు. ఎండకు పంటలు ఎండిన బీఆర్‌ఎస్ నేతలు నన్ను తిడుతున్నారు.. ఎక్కడ చిన్నా ప్రమాదం జరిగినా నన్నే దూషిస్తున్నారు.. తనను తిడుతూ బీఆర్‌ఎస్ నేతలు పైశాచికానందం పొందుతున్నారని ఫైర్ అయ్యారు. ఈ వేదికపై మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ తదితరులు పల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ఎంపీల సమావేశంలో డిప్యూటీ సీఎం కీలక నిర్ణయాలు

ఈ సమావేశానికి ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సహా కాంగ్రెస్ ఎంపీలు కాగా.. బీఆర్ఎస్, బీజేపీ ఎంపీలు మాత్రం గైర్హాజరయ్యారు. సమావేశానికి రావాలని కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రత్యేకంగా ఆహ్వానించినప్పటికీ ముందే ఖరారైన షెడ్యూల్ కారణంగా వారిద్దరూ హాజరు కాలేదు. ప్రాంతీయ రింగ్ రోడ్డుకు ఆమోదం, ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకూ రేడియల్ రోడ్ల అభివృద్ధి. మెట్రో రెండో దశ, మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్ట్, బేపు ఘాట్‌ను గాంధీ సరోవర్‌గా అభివృద్ధి చేయడం. గోదావరి-మూసీ నది లింక్ ప్రాజెక్ట్, హైదరాబాద్ కోసం మురుగునీటి పారుదల మాస్టర్ ప్లాన్. వరంగల్ భూగర్భ డ్రైనేజీ ప్రణాళిక, బందర్ పోర్టు నుంచి హైదరాబాద్ సమీపంలోని డ్రై పోర్టు వరకూ గ్రీన్‌ఫీల్డ్ హైవే. ఎస్‌సీసీఎల్ కోసం బొగ్గు బ్లాకుల కేటాయింపు, సెమీకండక్టర్ మిషన్, ఐపీఎస్ కేడర్ సమీక్ష.పీఎస్‌డీఎఫ్ కింద పథకాల మంజూరు, పీఎం కుసుమ్-ఏ, బీ, సీ కింద కేటాయింపు. తాడిచెర్ల బొగ్గు బ్లాక్-మైనింగ్ లీజు, వివిధ కార్పొరేషన్లు/ఎస్?పీవీల రుణ పునర్నిర్మాణం. వర్తించే ఇంటర్‌తోకి చెల్లించాల్సిన మొత్తాన్ని తిరిగి చెల్లించమని విజ్ఞప్తి. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం కిందకి చెల్లించాల్సిన గ్రాంట్ విడుదల కోసం అభ్యర్థన. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సీఎస్-ఎస్ నిధుల విడుదలలో లోపాన్ని సరిదిద్దమని అభ్యర్థన. ఏపీబిల్డింగ్, ఇతర కార్మికుల సంక్షేమ బోర్డు, కార్మిక సంక్షేమ నిధిలో తెలంగాణకు వాటా కోసం నిధులను బదిలీ చేయాలని అభ్యర్థన. ఏపీ పవర్ కార్పొరేషన్ నుంచి రావాల్సిన మొత్తానికి సంబంధించి జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి. తెలంగాణలో విమానాశ్రయాల అభివృద్ధి, రాష్ట్రంలో రైల్ల కనెక్టివిటీ పెంచాలని విజ్ఞప్తి. ఖమ్మంలో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్, వెనకబడిన ప్రాంతాలలో రోడ్డు కనెక్టివిటీని మెరుగుపరచడం. పీఎం మిత్రా పార్క్ పథకం కింద కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు. అన్‌కవర్డ్ జిల్లాల్లో జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటు తదితర నిర్ణయాలు తీసుకున్నారు.

మొదటి పేజీ తరువాయి

# మహిళా రిజర్వేషన్ చట్టాన్ని వెంటనే అమలు చేయాలి

హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జనగణన త్వరగా పూర్తిచేస్తే.. రాబోయే బీహార్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో మరింత మంది మహిళలు ఎమ్మెల్యేలుగా అవుతారన్నారు. ప్రతీ మహిళకు రూ.2500 ఇస్తామన్న హామీని అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతామని చెప్పారు. మహిళా సంఘాల ద్వారా కిరాయికి తీసుకుంటున్న బస్సులకు ఆర్టీసీ సకాలంలో కిరాయి చెల్లిస్తుందో లేదో స్పష్టత ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం జీతాలు పెంచకపోవడం సరికాదని విమర్శించారు. మహిళలను ఎలా కోటీశ్వరులను చేస్తారో నిర్దిష్టమైన ప్రణాళికను ప్రభుత్వం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ మహిళా కేంద్రీకృత పాలన చేశారని వెల్లడించారు. మహిళల కోసం అనేక పథకాలు, కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు. కేసీఆర్ పెట్టిన పథకాలను తీసేసే కర్కోటక ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళ ప్రభుత్వ పాఠ్య పుస్తకాల్లో మహిళా, పురుషుల సమానత్వపు బొమ్మలు ప్రచురిస్తున్నారని వెల్లడించారు. అలాంటి చర్యలు తెలంగాణలో కూడా రావాల్సి ఉందన్నారు. 'సమాజం ఎదుగుదలలో మహిళల పాత్ర గణనీయం. ప్రపంచ వ్యాప్తంగా మహిళలకు సమాన హక్కులు, గౌరవం, నిర్ణయాధికారం రావాల్సి ఉంది. అప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుంది. చిట్యాల ఐలమ్మ, రాణి రుద్రమాదేవి వంటి వీర మహిళలు తెలంగాణ గడ్డపై పుట్టడం మనకు గర్వకారణం. మహిళలకు కులమతాలు లేవు.. మహిళలది ఒకే కులం. మహిళలలు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలి. ఇళ్లలో మహిళలు ద్వితీయ శ్రేణి పౌరులుగా ఉంటున్నారన్న వాదన వీగిపోవాలి. అమెరికాలో 40 శాతం మహిళలు ఉద్యోగాలు చేస్తుంటే, భారత్‌లో మాత్రం అది 17 శాతంగానే ఉంది. దేశంలో 50 శాతం మహిళలు ఉద్యగాలు చేస్తే దేశ జీడీపీకి మనం 5 లక్షల కోట్ల ఆదాయం ఇవ్వగలుగుతాం. కానీ మహిళలు ఉద్యోగాలు చేయదగడానికి గల సౌకర్యాలు ఉన్నాయా అన్నది ఆలోచించాలి. భూగర్భ గనులల్లో పనిచేయడం నుంచి అంతరిక్షంలోకి వెళ్లే వరకు మహిళలు ఎదిగారు. అయినా అనేక అవాంతరాలు ఉన్నాయి. వాటిని అధిగమించాల్సిన అవసరం ఉంది' అని చెప్పారు.

# సీట్లు తగ్గుతాయన్నది దుష్ప్రచారం

## ఇందులో ప్రాంతీయ పార్టీల కుట్ర ఉంది

## నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్

నిజామాబాద్,మార్చి8(తెలంగాణ వీణ):

డీలిమిటేషన్ వల్ల దక్షిణాదిలో సీట్లు తగ్గుతాయన్నది ఉత్త ప్రచారమని నిజామాబాద్ బిజెపి ధర్మపురి అరవింద్ కొట్టి పారేశారు. ఇది కావాలని చేస్తున్న దుష్ప్రచారం అన్నారు.కేవలం ప్రాంతీయ పార్టీల తప్పుడు ప్రచారమని బీజేపీ నేత, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. శనివారం నిజామాబాద్‌లో ఎంపీ ధర్మపురి అరవింద్ మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తల సమిష్టి కృషితో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిందని.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ గెలుపు మాదేనని ధీమా వ్యక్తం చేశారు. ఆల్ పార్టీల ఎంపీల సమావేశంలోనూ కాంగ్రెస్ రాజకీయం చేసిందని.. తమకు ప్రోటోకాల్ మేరకు ఆహ్వానం అందలేదని తెలిపారు. మార్చి 8న మహిళా దినోత్సవమని తెలిసి కూడా అదే రోజు సమావేశం ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. ముందస్తు షెడ్యూల్ వల్లే ఆల్ పార్టీ ఎంపీల మీటింగ్‌కు వెళ్లలేదని స్పష్టత ఇచ్చారు. కాంగ్రెస్‌కు దళితులపై ప్రేమ ఉంటే సీఎం కుర్చీ ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. తప్పుడు లెక్కలతో బీసీ రిజర్వేషన్ చట్టం ఎలా చేస్తారని ప్రశ్నించారు. నిజామాబాద్‌లో నవోదయ విద్యాలయం ఏర్పాటుకు మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి అడ్డుపుల్ల వేస్తున్నారని.. నవోదయ నిజామాబాద్ రూరల్‌లో వద్దని.. బోధన్‌లోని నిజాం సుగర్స్ భూమిలో ఏర్పాటు చేయాలనడం సిగ్గు చేటని విమర్శించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేతగాని దద్దమ్మలు అని.. వాళ్ల పని కూడా నేనే చేయాల్సి వస్తోందని ఘాటు విమర్శలు చేశారు. రేవంత్ సర్కార్ బీజేపీ ఎమ్మెల్యేలకు నిధులు ఇవ్వడం లేదని మండిపడ్డారు

మొదటి పేజీ తరువాయి

# వరంగల్ ఎయిర్‌పోర్ట్ అందుబాటులో వస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి

## దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్,మార్చి8(తెలంగాణ వీణ):

వరంగల్‌లో ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌ను శనివారం హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయంలో కలిశారు. ఇందుకు సంబంధించిన వివరాలను మీడియాకు కొండా సురేఖ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రైల్వే పనులు చేయాల్సిన కార్యక్రమాల గురించి అరగంటకు పైగా తమతో చర్చించి సానుకూలంగా స్పందించారని అన్నారు. వరంగల్‌కు సంబంధించి తాము అడిగిన సమస్యలతో పాటు వరంగల్ రింగ్ రోడ్డుకు కృషి చేస్తామని అశ్విని వైష్ణవ్ స్వయంగా ఒప్పుకున్నారని చెప్పారు. ఈ సందర్భగా అశ్విని వైష్ణవ్‌కు ధన్యవాదాలు తెలిపారు. కాజీపేట డివిజన్ వేరుగా ఏర్పాటు చేయాలని కోరామన్నారు. డోర్నకల్ భద్రాచలం రైల్వే లైన్ ఉంది కానీ బ్రిడ్జి పూర్తి కాలేదని.. దానిపై విజ్ఞప్తి చేశామని చెప్పారు. రాష్ట్రంలో ఉన్నటువంటి బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలకు కూడా ఇక్కడి సమస్యలపై వినతి పత్రాలు అందజేశామని గుర్తుచేశారు. ఏపీలో ఐదు డివిజన్లు ఉన్నాయని... హైదరాబాద్ తర్వాత పెద్ద మహానగరం వరంగల్‌కు ఎయిర్‌పోర్ట్ వచ్చిందని తెలిపారు. వరంగల్‌కు ఎయిర్‌పోర్ట్‌ను ఎవరో వచ్చి తామిచ్చామని చెప్పుకుంటే పర్వాలేదన్నారు. రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం వరంగల్ అభివృద్ధి చేస్తామని మాటలతో కోటలు కట్టింది కానీ తప్ప ఏం చేయలేదని మండిపడ్డారు. వరంగల్‌కు ఇండస్ట్రీస్ రాలేదు రా వాల్సినటువంటి ఎయిర్‌పోర్ట్ ఎప్పుడో రావాల్సి ఉన్నా ఇంకా రాలేదని చెప్పారు. తమ అందరి కృషితో రైల్వే లైన్ల విస్తరణ ఏర్పాట్లు సాధించుకుందామని అన్నారు. చాలా కాలంగా ప్రజలకు ఉపయోగపడే పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అన్నింటిని అభివృద్ధి చేసుకునే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వంలో తామంతా పనిచేస్తున్నామని తెలిపారు. దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే డివిజన్‌తో సహా తదితర అంశాలపై విజ్ఞప్తి చేశామన్నారు. వాటన్నిటిపై ఆయన సానుకూలంగా స్పందించారని చెప్పారు. బీజేపీలో గెలిచిన కేంద్రమంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు రాష్ట్రం గురించి ఏం పట్టనట్టుగా ఉండటం బాధాకరమని చెప్పారు. ఇకనుంచి అయినా పార్టీలను పక్కనపెట్టి అందరం అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధి పనులకు బీజేపీ నేతలు సహకరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి వరంగల్‌ను అతిపెద్ద రెండో రాజధానిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేయాలనుకుంటున్నారని అన్నారు.వరంగల్‌లో ఎయిర్‌పోర్ట్ కళా సాకారం అవుతున్న వేల దానికి అనుగుణంగా రైలు మార్గాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. వరంగల్ ఓఆర్ఆర్ చుట్టూ రైల్వే సదుపాయాన్ని ఇవ్వడంతో పాటు చింతనపల్లిలో ఉన్న కాకతీయ టెక్స్‌టైల్ పార్కుకు కావలసిన విధంగా రైలు మార్గాలను ఏర్పాటు చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కోరామని చెప్పారు. వెంటనే స్పందించిన అశ్విని వైష్ణవ్ రైల్వే అధికారులకు ఆదేశాలు జారీ చేశారని మంత్రి కొండా సురేఖ అన్నారు. పాండురంగాపురం - మల్కాన్ గిరి రైల్వే లైన్ మంజూరు చేసినందుకు కేంద్ర రైల్వే మంత్రి శ్రీ అశ్విన్ వైష్ణవ్‌కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృతజతలు తెలిపారు. పాండురంగాపురం - మల్కాన్ గిరి రైల్వే లైన్ ను సారపాక (భద్రాచలం)వరకు వెంటనే పూర్తి చేయాలని కేంద్ర మంత్రిని లేఖ ద్వారా మంత్రి తుమ్మల కోరారు. సత్తుపల్లి నుంచి కొవ్వూరు,పెనుబల్లి నుంచి కొండపల్లి వరకు కొత్త రైల్వే లైన్లు మంజూరు చేయాలని లేఖలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.



# రీజినల్ రింగ్‌రోడ్డుకు త్వరలోనే ముందడుగు

హైదరాబాద్,మార్చి8(తెలంగాణ వీణ):

రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) గురించి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో చర్చించామని.. ఫైనాన్స్‌కు సంబంధించిన ట్రైపార్టీ అగ్రిమెంట్ జరగాల్సి ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని గడ్కరీకి విజ్ఞప్తి చేశామన్నారు. ఈ మేరకు భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. 'కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో 10 జాతీయ రహదారులను పూర్తి చేశామన్నారు. పార్లమెంట్ సమావేశాల అనంతరం ఈ 10 జాతీయ రహదారులను ప్రారంభిస్తాం. ప్రారంభోత్సవానికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వస్తారని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగంపై గడ్కరీతో చర్చించాం. ఉత్తర భాగం భూ సేకరణకు సంబంధించి 50 శాతం వ్యయాన్ని కేంద్రం భరిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఫ్లైఓవర్ల కింద భూసేకరణ పూర్తి చేయాలి. అలా చేస్తేనే వాటి కింద రోడ్డు వేయడానికి ఆస్కారం ఉంటుంది. ఆరు ప్రాంతాల్లో భూసేకరణ పూర్తికాకపోవడంతో అంబర్‌పేట ఫ్లైవర్ కింది భాగం పూర్తి కాలేదన్నారు. హైదారాబాద్-పుణే మార్గంలో బీహెచ్‌ఈఎల్ వద్ద జాతీయ రహదారి 65 లో ఫ్లైఓవర్ పూర్తి అయ్యింది. ఇక్కడినుంచి సిగ్నల్ ఫ్రీగా వెళ్లొచ్చు. పారిశ్రామిక అవసరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జాతీయ రహదారి 61 (17 కి.మీ), ఎన్‌హెచ్ 65 (22 కి.మీ.) పూర్తి అయ్యింది. జనగాం - దుద్దెడ మార్గంలో భూసేకరణ పూర్తి చేయాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం త్వరగా భూసేకరణ చేసి ఇస్తే.. అంతే త్వరగా రోడ్డు పూర్తి చేస్తాం. ఖమ్మం - విజయవాడ మధ్య వెంకటాయపల్లి నుంచి బ్రాహ్మణపల్లి వరకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని కేంద్రమంత్రి అన్నారు. ఆర్ఆర్ఆర్ అంచనా వ్యయం రూ.18,772 కోట్లు అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.. రూ.300 కోట్లతో ఆరాంఘర్ నుంచి శంషాబాద్ వరకు ఆరు లేన్ల నేషనల్ హైవే పూర్తి చేసామని వెల్లడించారు.. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వెళ్లేవారికి సిగ్నల్ ఫ్రీ రోడ్ అవుతుందన్నారు.. పార్లమెంట్ సమావేశాల తర్వాత నితిన్ గడ్కరీ పనులు ప్రారంభిస్తారని తెలిపారు. కాంగ్రెస్ గురుంచి తాను మాట్లాడ దాల్చుకోలేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో వాళ్ళ కన్నా మాకు ఎక్కువ బాధ్యత ఉందని స్పష్టం చేశారు. అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని.. వాళ్ళు చెప్పినవి మమ్మల్ని చేయమంటే ఎలా? అని ప్రశ్నించారు. తాము చెప్పినవి చేస్తామని.. 7.50 లక్షల కోట్ల రూపాయల అప్పు ఉన్నది అని అప్పుడు మాట్లాడి ఇప్పుడు మూడున్నర లక్ష కొట్లే ఉన్నాయని అనుకున్నా అని రేవంత్ రెడ్డి అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. 'నిన్న డిల్లీలో రేవంత్ రెడ్డి మాటలను చూస్తే.. ఇచ్చిన హామీల విషయంలో చేతులు ఎత్తేశారు? వాళ్ళు రాజకీయాలు మాట్లాడుతున్నారు? వాళ్ళకి ప్రజలు జవాబు చెబుతారు? తెలంగాణలో, దక్షిణాది లో ఒక్క పార్లమెంట్ సీట్ తగ్గదు.. జనాభా తగ్గిన సీట్లు తగ్గవు? స్టాలిన్, రేవంత్ లవి బోగస్ మాటలు.. తమిళం గురుంచి స్టాలిన్ చేసింది ఏమీ లేదు. ఎవరినైనా హింది నేర్చుకోవాలని ఒత్తిడి చేశామా? మాతృ భాషలోనే అప్పర్ ప్రైమరీ వరకు బోధన ఉండాలని మేము కోరుకుంటున్నామని బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రయోజనాల గురించి కాంగ్రెస్ పార్టీ మాకు చెప్పాల్సిన అవసరం లేదు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ స్వలాభం కోసం అనవసర ఆరోపణలు చేస్తోంది. తెలంగాణలో ఓట్లు, జనాభా తగ్గినా.. ఒక్క పార్లమెంట్ సీటు తగ్గదు. తమిళనాడు సీఎం స్టాలిన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసంబద్ధంగా మాట్లాడుతున్నారు. హిందీ భాషను ఎవరిపై బలవంతంగా రుద్దడం లేదు. తప్పుడు ప్రచారాలతో దేశానికి, ప్రజలకు ద్రోహం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి రాక ముందు లిఖితపూర్వకంగా అనేక హామీలు ఇచ్చారు. ఇచ్చిన హామీలకు అతీగతీ లేదు. అధికారంలోకి వచ్చాక కొత్త ప్రాజెక్టులు ముందు వేసుకున్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నారు. కోచ్ ఫ్యాక్టరీ బడ్జెట్ అనుకున్న దానికంటే ఎక్కువ అయ్యింది. కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం వేగంగా జరుగుతోంది. వచ్చే సంవత్సరం నుంచి ఉత్పత్తి ప్రారంభమవుతుంది. కాంగ్రెస్ మంత్రులు వరంగల్ వెళ్లి చూసి రావాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# మీ ఆహ్వానాన్ని మన్నించడలేక పోతున్నాం

## ముందస్తు కార్యక్రమాలతో

## అఖిలపక్షానికి రాలేం

## డిప్యూటి సిఎం భట్టికి కిషన్ రెడ్డి లేఖ

హైదరాబాద్,మార్చి 8(తెలంగాణ వీణ):

డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క ఆహ్వానంపై తెలంగాణ బీజేపీ కీలక నిర్ణయం తీసుకుంది. ఎంపీల సమావేశానికి హాజరుకాకూడదని బీజేపీ నిర్ణయించింది. ఈ మేరకు డిప్యూటీ సీఎం భట్టికి కిషన్ రెడ్డి లేఖ రాశారు. భట్టి పంపిన లేఖ ఆలస్యంగా అందిందని.. ఇప్పటికే నిర్ణయించుకున్న కార్యక్రమాల కారణంగా ఆల్ పార్టీ ఎంపీల సమావేశానికి హాజరుకాలేకపోతున్నట్లు లేఖలో కిషన్ రెడ్డి తెలిపారు. శనివారం) ప్రజాభవన్‌లో జరిగే అఖిలపక్ష సమావేశానికి రావాల్సిందిగా అన్ని పార్టీల ఎంపీలతో పాటు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి , బండి సంజయ్‌లకు స్వయంగా భట్టి విక్రమార్క ఫోన్ చేసి ఆహ్వానించారు. అయితే భట్టి పంపింన ఆహ్వానం ఆలస్యంగా అందిందని... సమావేశంపై పార్టీలో చర్చించుకునే సమయం లేదని కిషన్ రెడ్డి లేఖలో తెలిపారు. ఇప్పటికే నిర్ణయించుకున్న అధికార, అనధికార కార్యక్రమాలతో ఎంపీల సమావేశానికి హాజరుకాలేకపోతున్నామని చెప్పారు. భవిష్యత్‌లో ఇలాంటి సమావేశాలు నిర్వహించాలనుకుంటే ముందస్తు సమాచారం ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. అయితే తెలంగాణ అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం, బీజేపీ కట్టుబడి ఉందని.. చిత్తశుద్ధి, అంకితభావంతో తెలంగాణ అభివృద్ధికి తాము కృషి చేస్తూనే ఉంటామని లేఖలో కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాగా.. ఆల్ పార్టీ ఎంపీల సమావేశానికి హాజరుకాకూడదని ఇప్పటికే బీఆర్ఎస్ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే.

# బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు రెండూ ఒక్కటే

## బిజెపికి బీ టీమ్‌గా మారిన బిఆర్ఎస్

## అఖిలపక్షం పెట్టండని అంటూ..డుమ్మా కొట్టారు

## రెండుపార్టీల తీరుపై మండిపడ్డ మంత్రి సీతక్క

హైదరాబాద్,మార్చి8(తెలంగాణ వీణ):

బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒక్కటే అని మరోమారు స్పష్టమయ్యిందని మంత్రి సీతక్క అన్నారు. బిజెపికి తోకపార్టీగా బిఆర్ఎస్ తయారయ్యిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి బీఆర్ఎస్, బీజేపీ పార్టీ ఎంపీలు హాజరుకాకపోవడంపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీకి బీఆర్ఎస్ పార్టీ బీ టీం అని మరోసారి రుజువైందన్నారు. కేసులు ఉన్నాయి కాబట్టే వారు కేంద్రంపై పోరాటం అంటే సమయానికి ఎగ్గొడతారని విమర్శించారు. బీఆర్ఎస్‌కు సొంత ప్రయోజనాలు తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టవన్నారు. అందుకే అఖిలపక్ష ఎంపీల సమావేశానికి రాలేదన్నారు. అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని పదే పదే కోరే బీఆర్ఎస్ ఈరోజు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. కేంద్రంపై ఏ విధంగా పోరాటం చేయాలో ఎందుకు చెప్పలేదని మంత్రి విరుచుకుపడ్డారు. అలాగే మాజీ మంత్రి హరీష్‌రావుపై కూడా సీతక్క ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఫామ్ హౌజ్‌లో ఎకరానికి కోటి పంట ఎలా పండించారో సక్సెస్ ఫార్ములా చెప్పాలన్నారు. 'ఓడిపోయిన మీ ఇంటి మహిళను మండలికి పంపి అదే మహిళా సాధికారత అన్నారు. పదేండ్లు అధికారంలో ఉండి పావలా వడ్డీ రుణాలు కూడా ఇవ్వలేదు. మహిళలకు ఫ్రీ బస్సు పెడితే కూడా ఓర్చుకోవడం లేదు. మహిళలను మేము బస్సులకు ఓనర్లను చేస్తున్నాం. హరీష్ రావు నీ కూతురులాగే ఆడబిడ్డలు ఎదగాలని ఆశీర్వదించండి. బీసీ ఉద్యమానికి కూడా తానే చాంపియన్ కావాలని కవిత వచ్చారు.. మేము మహిళలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తాం. ఏడాదిలో 54 వేల ఉద్యోగాలు ఇచ్చాం.. కానీ గ్రాడ్యుయేట్స్ బీజేపీకి ఎలా ఓటు వేశారో తెలియడం లేదన్నారు. ప్రచారంలో మేము వెనుకబడ్డం వల్లనే మేము ఓడిపోయాం' అని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు. అలాగే ఆల్ పార్టీ ఎంపీల మీటింగ్‌కు హాజరుకాకపోవడంపై బీజేపీ, బీఆర్ఎస్‌లపై కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలపై అఖిలపక్షం పెట్టాలని బీజేపీ, బీఆర్ఎస్‌లు అన్నాయని.. ఈరోజు ఎంపీల మీటింగ్ కూడా అఖిలపక్షం లాంటిదే అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సహకారం కోసం ఎట్లా వ్యవహరించాలని సొల్యూషన్ కోసం ఎంపీల మీటింగ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని.. దానికి బీజేపీ, బీఆర్ఎస్ హాజరుకాలేదన్నారు. ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వం పట్ల బీజేపీకి, బీఆర్ఎస్‌కు చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. ప్రధాని మోడీ డైరెక్షన్‌లో నడిచే స్థాయికి బీఆర్ఎస్ దిగజారిపోయిందన్నారు. కేసీఆర్ ప్రతిపక్ష పాత్ర వదిలేసి ఔట్ సోర్సింగ్‌లో అల్లునికి, కొడుకుకి ఇచ్చారన్నారు. రెండు పార్టీల డ్రామాలు రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. సమావేశాన్ని ఎందుకు బైకాట్ చేశారో తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ÷ఖజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ఓట్లు తప్ప ప్రజా సమస్యలు పట్టవని విరుచుకుపడ్డారు. బీజేపీ వేసే డ్రామాను బీఆర్ఎస్ కూడా వేస్తోందన్నారు. తెలంగాణ పథకాలు దేశవ్యాప్తంగా చర్చకు రావడంతో బీఆర్ఎస్, బీజేపీకి మింగుడు పడటం లేదన్నారు. 'ఒకడు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉండదని అంటడు. ఇంకొకడు ఎమ్మెల్యేలు ఉండరని అంటడు. రెండు పార్టీల నాయకులు జలసితో రాజకీయ కుట్రలు చేస్తున్నారని అంటూ మండిపడ్డారు. గత ప్రభుత్వంలో రావాల్సిన బిల్లుల కోసం కాంట్రాక్టర్లతో ధర్నాలు చేయిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం దగ్గరకు పాజిటివ్‌గాపోవాలని సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాన్ని నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అధికార పక్షం, ప్రతిపక్షాలు కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని అద్దం దయాకర్ పేర్కొన్నారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి 8328209811

## పారిశుద్ధ కార్మికులతో కేక్ కటింగ్ లో పాల్గొన్న... టీ. టీ. డి. పి జాతీయ కార్యదర్శి జె. దశరథ్

**తెలంగాణ వీణ / ఉప్పల్**

మహిళా దినోత్సవ సందర్భంగా పారిశుద్ధ కార్మికులతో శనివారం రోజున నల్ల కుంటలో నీ తెలుగు దేశం పార్టీ ఆద్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమానికి పా రిశుద్ధ కార్మికులతో కలిసి కేక్ కట్ చేసి న తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రచార కార్య దర్శి. జె దశరథ్ అనంతరం మహిళమానులను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు అదిశక్తులు అని అయనకొనియాడారు. మహిళలు అన్నిరంగాలలో ఉండి వారి స్వయం శక్తి తో ఎదుగుతున్నారని ఉద్యోగం లో కానీ వ్యాపారం లో కని మహిళమానులు ముందు ఉంటున్నారన్నారు





# కాంగ్రెస్ పార్టీ అన్ని రంగాల్లో మహిళలకు పెద్దపీట వేస్తుంది

## : యూత్ కాంగ్రెస్ రాష్ట్రా అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 8**

కాంగ్రెస్ పార్టీ అన్ని రంగాల్లో మహిళలకు పెద్దపీట వేస్తుందని యూత్ కాంగ్రెస్ రాష్ట్రా అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా శామీర్ పేట్ మండలం అలియాబాద్ గ్రామంలో మహిళలు, మహిళ నాయకురాళ్లతో కలసి శనివారం కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రానించి మహిళ సాధికారత సాధించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లో ఇందిరమ్మ స్ఫూర్తి తో 6 గ్యారంటీలు మహిళలకే కేటాయించారని హితువు పలికారు. ఇందిరా గాంధీని స్ఫూర్తి గా తీసుకుని మహిళకు రాజకీయంగా, ఆర్థికంగా అన్ని రంగాల్లో ఎదగాలని కోరారు. అనంతరం వివిధ రంగాల్లో సేవలనదిస్తున్న మహిళలకు ఉత్తమ పురస్కారలను అందించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్రా వైస్ ప్రెసిడెంట్ పొన్నం తరుణ్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు బొమ్మక్ అజయ్, ఏ బ్లాక్ అధ్యక్షురాలు కోమలత, అసెంబ్లీ అధ్యక్షుడు టి.రాహుల్ యాదర్, ఉపాధ్యక్షుడు బి. సత్ కిషోర్, మహిళా ఉపాధ్యక్షురాలు సుజాత, గ్రామ అధ్యక్షురాలు రేవతి, సిఎన్ఎస్ యూఐ రాష్ట్ర కార్యదర్శి రాహుల్ యాదవ్, స్టేట్ యూత్ కాంగ్రెస్సెక్రటరీ సురేష్, మండల్ యూత్ ప్రెసిడెంట్ బండి శ్రీకర్ రెడ్డి , అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ రామ, మహిళలు పాల్గొన్నారు. అదేవిధంగా అలి యాబాద్ గ్రామపంచాయతీలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. మాజీ సర్పంచ్ కమటం కృష్ణారెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, మహిళలు పాల్గొన్నారు.






## సికింద్రాబాద్ డిసిసి జనరల్ సెక్రటరీగా అబ్దుల్ మన్నన్

**తెలంగాణ వీణ, హైదరాబాద్...**

తార్నాక నాగార్జున నగర్ ప్రాంతానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ మన్నన్ సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీగా నియమితులైనారు. ఈ మేరకు డిసిసి మైనార్టీ డిపార్టుమెంట్ చైర్మెన్ మహమ్మద్ మోసిన్ ఖురేషీ నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భాన్ని పురష్కరించుకుని శనివారం మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్ ను అబ్దుల్ మనన్ మర్యాదపూర్వకంగా కలిసారు. అంజన్ కుమార్ యాదవ్ మన్నన్ ను అభినందించారు. ఈ సందర్భంగా అబ్దుల్ మనన్ మాట్లాడుతూ డిసిసి జనరల్ సెక్రటరీగా అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ మేయర్ ఎం. శ్రీలతశోభన్ రెడ్డి,నేతి కార్ సురేష్ లాల్ తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సికింద్రాబాద్ నియోజకవర్గ లో పార్టీ పటిష్టతకు కృషి చేస్తానన్నారు.



G9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం
తెలుగు దినపత్రిక
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL

## మహిళలు ఆర్థికశక్తిగా ఎదగాలి

అరకు కాఫీ..మరో స్టార్ బక్స్ కావాలి

మహిళా ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తాం

మార్కాపురంలో మహిళా దినోత్సవంలో సిఎం చంద్రబాబు

**ఒంగోలు,మార్చి8(తెలంగాణ వీణ):**

మహిళలు ఆర్థికశక్తిగా ఎదగాలన్నదే తమ లక్ష్యమని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. వారుఆదాయం ఆర్జించాలనే ఉద్దేశంతో డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశామని సీఎం చంద్రబాబు అన్నారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొని డ్వాక్రా సంఘాలు నిలబడ్డాయని తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా మార్కాపురంలో మహిళలతో ఆయన ముఖాముఖి నిర్వహించి మాట్లాడారు. మహిళలు పారిశ్రామికంగా ఎదిగేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. వారు వ్యాపారంలో రాణించేలా 24 సంస్థలతో ఒప్పందం చేసుకున్నట్లు చెప్పారు. మేజర్ పంచాయతీల్లోనూ అరకు కాఫీ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రపంచాన్ని మెప్పించే శక్తి మహిళలకు ఉంది. అరకు కాఫీకి పాతికేళ్ల క్రితమే బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చాను. ప్రతి గ్రామంలో వీటి ఔట్‌లెట్స్ ఏర్పాటు కావాలి. అరకు కాఫీ మరో స్టార్ బక్స్ కావాలన్న ఆకాంక్షను వెల్లడించారు.. హైదరాబాద్‌లో మహిళా పారిశ్రామికవేత్తల కోసం గతంలో 35 ఎకరాలు కేటాయించాను. మహిళలు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించే బాధ్యత నాది' అని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా స్వయం సహాయక బృందాలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. బృందాల్లోని మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అరటి వ్యర్థాలతో తయారు చేసిన టోపీని చంద్రబాబు ధరించారు. పోలీసు శాఖ రూపొందించిన 'శక్తి యాప్'ను ప్రారంభించారు.

## చేగుంట మండల కేంద్రంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు

**తెలంగాణ వీణ,చేగుంట**

మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో మహిళ అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా చేగుంట మండల కేంద్రంలోని చేగుంట గ్రామ పంచాయతీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సఫాయి కార్మికులకు చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ కుటుంబ సమేతంగా హాజరై మహిళ సఫాయి కార్మికులను సన్మానించి చీర కానుకను సఫాయి మహిళ కార్మికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్, మాసుల పుష్పలత, తలారి లింగం, సత్యనారాయణ, లలిత, సాయమ్మ, జ్యోతి, కవిత,నాగరాజు, ఎర్ర నందు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు



## మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో కట్టే మిషన్లో భారీ అగ్ని ప్రమాదం

**తెలంగాణ వీణ చేగుంట**

మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో కట్టే కోత మిషన్ లో భారీ అగ్ని ప్రమాదం ఉదయం 2:30 కు జరిగింది మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలోని సామిల్ కట్టే కోతలో ప్రమాదవశాత్తు భారీ అగ్ని ప్రమాదం జరిగింది పరిశ్రమలో ఉన్న యంత్రాలు రేకుల షెడ్డు కట్టెలు కాళీ బూడిద బూడిదయ్యాయి సుమారుగా 25 లక్షల వరకు నష్టం జరిగిందని గోవిందు తెలిపారు సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకురావడానికి చాలా ప్రయత్నం చేశారు ప్రమాదానికి గల కారణం తేలవలసి ఉంది అని తెలిపారు



## దుబ్బాక ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి చెరువుతో పలు అభివృద్ధి పనులు ప్రారంభం

**తెలంగాణ వీణా, చేగుంట**

చేగుంట మండలం బోనాల కొండాపూర్ గ్రామ%శీ% లో దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి చొరవతో వారి ఆదేశాల మేరకు " 15 లక్షల నిధులతో" సీసీ రోడ్ పనినీ ప్రారంభించిన చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఈ సందర్భంగా మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెగరి రమేష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రంగమ్మ గారి గోపాల్ రెడ్డి, గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ తోట రమేష్ గుప్త,శ్రీకాంత్ రెడ్డి, సీసీ రోడ్ కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్,నర్సింలు ,ప్రభాకర్,బాలరాజు, తదితరులు పాల్గొన్నారు





తెలంగాణ వీణ
# హైదరాబాద్

## మహిళలే సంఘ నిర్మాతలు కావాలి

### కార్పొరేటర్ బన్నాల గీత

### ప్రతి రంగంలో మహిళలు పురుషులతో సమానంగా పోటీపడాలి : కార్పొరేటర్






**ఉప్పల్, తెలంగాణ వీణ..**

చిల్కానగర్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు : చిల్కానగర్ డివిజన్లోని బ్యాంక్ కాలనీలో చైల్డ్ వికాస్ ఫౌండేషన్ ఎన్జీవో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ మాజీ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు. అనంతరం మహిళా దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ మహిళా సాధికార తో నే ఏ రాష్ట్రమైనా దేశమైనా అభివృద్ధి చెందుతుందని మహిళలు పురుషులతో పోటీ పడుతూ అన్ని రంగాల్లో ముందుకు సాగాలని కొనియాడారు. జిహెచ్ఎంసి కార్పొరేషన్ లో 78 మంది కార్పొరేటర్లు మహిళలే ఉన్నారని, 14 మంది అడిషనల్ కమిషనర్లుగా మహిళలే ఉన్నారని, జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికుల్లో 18 వేల మంది పైగా మహిళలే ఉన్నారని గుర్తు చేశారు. అనంతరం ఎన్జీవో లో పనిచేసే మహిళలకు శాలువాతో సత్కరించి మహిళలకు గిఫ్ట్స్ అందజేశారు.

## మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలి-కవితారెడ్డి.

**తెలంగాణ వీణ/తార్నాక:**

హెచ్బి కాలనీలోని వెల్నెస్ న్యూ ట్రేషన్ సెంటర్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఏనుగు కవితా వెంకట్రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరికి గులాబిలతో మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. నేటి బిజి లైఫ్లో లో మహిళా ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన శ్రద్ధ, జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మహిళ ఆరోగ్యంగా ఉంటేనే ఇల్లు, సమాజం, దేశం ఆరోగ్యంగా ఉంటుందని సందేశం ఇచ్చారు. కాంగ్రెస్ నాయకులు బాస్కుల కొమురయ్య మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్రెడ్డి పాలనలో మహిళా శక్తికి పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. ఎ



## బ్లూ ఫౌండేషన్ మరియు రెయిన్బో హోమ్స్ ప్రోగ్రాం వారిచే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..

**తెలంగాణ వీణ/తార్నాక:**

బ్లూ ఫౌండేషన్ మరియు రెయిన్బో హోమ్స్ ప్రోగ్రాం సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భారత దేశపు మొట్టమొదటి మహిళా ఆడియో ఇంజనీర్ సాజిదా ఖాన్, సీలింగ్ స్పోర్ట్స్ నేషనల్ ప్లేయర్ ధరణి, నిర్మాణ ఫౌండేషన్ వీరమని, ముఖ్యఅతిథిగా పాల్గొని పిల్లలకు తమ తమ లక్ష్యాలను ఎలా చేదించారు మరియు ఎలాంటి అవరోధులు ఎదిరించి ఈ స్థాయిలో ఉన్నారో చెప్పారు. అంతేకాకుండా పలు ఆటలు మరియు కార్యక్రమాలు ఆటల పోటీలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో బస్తీ పెద్దలు టిఆర్ఎస్ నాయకులు పద్మ గారు మరియు అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ డాక్టర్లు నర్సులు పాల్గొనడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బ్లూ ఫౌండేషన్ డైరెక్టర్ విషంపల్లి క్రాంతి కిషోర్ మాట్లాడుతూ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మరియు పలు పలు రంగాల్లో వాళ్ళ సేవను గుర్తించి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరూ కూడా ఈ కార్యక్రమానికి హాజరు కావడం ఎంతో ఆనందంగా ఉంది అని తెలియజేశారు.





## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..




**తెలంగాణ వీణ/హైదరాబాద్:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని సీఎంఆర్ వారు నిజాంపేట్ మహిళా మణులకు పోటీలను నిర్వహించారు. కవిత మొదటి బహుమతిని గెలుచుకున్నా వారికి 25000 పట్టు చీర బహుమతి ప్రదానం చేశారు. ఇద్దారు. ఈ కార్యక్రమంలో అందరూ మహిళలు ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొన్నారు.



## 12నుంచి రాజధాని పనులు ప్రారంభం

### మూడేళ్లలో రాజధాని పనులు పూర్తి

### మహిళా సాధికారితకు ప్రభుత్వం పెద్దపీట

### పురపాలక శాఖ మంత్రి నారాయణ వెల్లడి

**కాకినాడ,మార్చి8(తెలంగాణ వీణ):**

రాజధాని నిర్మాణ పనులకు పిలిచిన టెండర్లను తెరిచినట్టు పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ వెల్లడించారు. సీఆర్డీఏతో పాటు అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ పిలిచిన టెండర్లు ఓపెన్ చేశామని చెప్పారు. ఈ నెల 12 నుంచి రాజధానిలో నిర్మాణ పనులు ప్రారంభం కాబోతున్నాయని తెలిపారు. ఇప్పటి వరకూ రూ.40 వేల కోట్ల విలువైన నిర్మాణ పనులకు సంబంధించిన టెండర్లను తెరిచినట్టు మంత్రి నారాయణ వెల్లడించారు. రెండు మూడు రోజుల్లో కాంట్రాక్టు సంస్థలకు లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ కూడా జారీ చేయనున్నట్టు స్పష్టం చేశారు. ఇప్పటి వరకూ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా పనులు చేపట్టలేకపోయినట్టు మంత్రి వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తుందని మంత్రి నారాయణ తెలిపారు. కాకినాడలో మహిళా దినోత్సవ వేడుకల్లో మంత్రి నారాయణ పాల్గొన్నారు. మహిళలను ఆర్థికంగా పైకి తీసుకురావాలనే పట్టుదలతో సీఎం చంద్రబాబు ఉన్నారని అన్నారు. ఎన్నికల హామీల్లో మహిళల కోసం చాలా పథకాలు పొందుపరిచామని చెప్పారు. గత జగన్ ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి వెళ్లిపోయిందని విమర్శలు చేశారు. మున్సిపాలిటీల్లో బ్లీచింగ్కు కూడా డబ్బులు లేకుండా చేశారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్క హామీని అమలు చేస్తూ వస్తున్నామని అన్నారు. ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లను పంపిణీ చేస్తున్నామని గుర్తుచేశారు. మహిళలకు త్వరలోనే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం ప్రారంభిస్తామని చెప్పారు. తల్లికి వందనం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.15వేల చొప్పున తల్లుల ఖాతాల్లో మే లోగా జమ చేస్తామని మంత్రి నారాయణ అన్నారు.ద

## క్రీడలపై దృష్టి సారించాలి

### : అర్జున అవార్డు గ్రహీత, ఓలంపియన్ క్రీడాకారిని జేజే.శోభ

### అట్టహాసంగా స్పోర్ట్స్ డే ఆకట్టుకున్న ప్రదర్శనలు

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా :**

విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలని అర్జున అవార్డు గ్రహిత, ఓలంపియన్ క్రీడాకారిని జేజే.శోభ అన్నారు. మేడ్చల్ పట్టణంలోని న్యూ లిటిల్ లిల్లీ హై స్కూల్లో చైర్ పర్సన్ మంజూల ప్రకాశ్ ఆధ్వర్యంలో శనివారం క్రీడా దినోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడాకారులుగా ఎదగాలంటే కృషి పట్టుదల అవసరం అన్నారు. విద్యార్థులను తల్లిదండ్రులు ప్రోత్సహిస్తే తప్పకుండా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. మహిళలు ప్రస్తుతం అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. కాని ఈ రోజుల్లో కూడా కొంతమంది తాము మగవారి కంటే తక్కువగా ఊహించుకుంటున్నారని ఇందులో ఎంతమాత్రం నిజం లేదన్నారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి తమ లక్ష్యాలను సాధించుకోవాలని హితువు పలికారు. అనంతరం క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న సూక్తికి నిదర్శనంగా ఇచ్చిన ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జాతీయ ఖోఖో క్రీడాకారుడు వినోద్, న్యూ లిటిల్ లిల్లీ హై స్కూల్ చైర్ పర్సన్ మంజూలప్రకాశ్, డైరెక్టర్లు సాయిదీప్, మౌనిక, ప్రిన్సిపాల్ శాంతి, పీఈటీలు దుర్గాప్రసాద్, లావణ్య, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






## యువత పట్ల చంద్రబాబు నిర్లక్ష్యం

### 12న కలెక్టరేట్ల ఎదుట వైసిపి ధర్నాలు

### వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి వెల్లడి

**అమరావతి,మార్చి8(తెలంగాణ వీణ):**

యువత పట్ల చంద్రబాబు ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చూపుతోంది అని వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి ఆరోపించారు. వారికి ఇచ్చిన ఏ హామీని అమలు చేయటం లేదు.. అందుకే 12న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు చేయాలని నిర్ణయించాం.. ఫీజు రియంబర్స్మెంట్, నిరుద్యోగ భృతిని ఇవ్వాలని గట్టిగా డిమాండ్ చేస్తామన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై పోరాటం చేస్తాం.. పేద, మధ్య తరగతి విద్యార్థుల కోసం నాణ్యమైన వైద్యం అందించాలని జగన్ 17 మెడికల్ కాలేజీలను తెచ్చారు.. ఐదు కాలేజీలను ఆరిటే ప్రారంభించారు.. వీటన్నిటినీ చంద్రబాబు ప్రైవేట్ పరం చేస్తున్నారు అని వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఇక, పేద, మధ్య తరగతి విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతాయని ఎంపీ సుబ్బారెడ్డి అన్నారు. మూడు త్రైమాసికాల నుంచి ఫీజులు ఇవ్వకుండా విద్యార్థులను చంద్రబాబు ప్రభుత్వం వేధిస్తున్నారు.. ప్రభుత్వం స్పందించి నిధులు ఇచ్చేంత వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. నిరుద్యోగ భృతి పేరుతో నెలకు రూ.3 వేలు ఇస్తామంటూ యువతను మోసం చేశారు.. చంద్రబాబు వైఖరితో ఇవన్నీ నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఏర్పడిందని వైవీ సుబ్బారెడ్డి చెప్పుకొచ్చారు.

## యువత పట్ల చంద్రబాబు నిర్లక్ష్యం

### 12న కలెక్టరేట్ల ఎదుట వైసిపి ధర్నాలు


### వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి వెల్లడి

**అమరావతి,మార్చి8(తెలంగాణ వీణ):**

యువత పట్ల చంద్రబాబు ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చూపుతోంది అని వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి ఆరోపించారు. వారికి ఇచ్చిన ఏ హామీని అమలు చేయటం లేదు.. అందుకే 12న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు చేయాలని నిర్ణయించాం.. ఫీజు రియంబర్స్మెంట్, నిరుద్యోగ భృతిని ఇవ్వాలని గట్టిగా డిమాండ్ చేస్తామన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై పోరాటం చేస్తాం.. పేద, మధ్య తరగతి విద్యార్థుల కోసం నాణ్యమైన వైద్యం అందించాలని జగన్ 17 మెడికల్ కాలేజీలను తెచ్చారు.. ఐదు కాలేజీలను ఆరిటే ప్రారంభించారు.. వీటన్నిటినీ చంద్రబాబు ప్రైవేట్ పరం చేస్తున్నారు అని వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఇక, పేద, మధ్య తరగతి విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతాయని ఎంపీ సుబ్బారెడ్డి అన్నారు. మూడు త్రైమాసికాల నుంచి ఫీజులు ఇవ్వకుండా విద్యార్థులను చంద్రబాబు ప్రభుత్వం వేధిస్తున్నారు.. ప్రభుత్వం స్పందించి నిధులు ఇచ్చేంత వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. నిరుద్యోగ భృతి పేరుతో నెలకు రూ.3 వేలు ఇస్తామంటూ యువతను మోసం చేశారు.. చంద్రబాబు వైఖరితో ఇవన్నీ నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఏర్పడిందని వైవీ సుబ్బారెడ్డి చెప్పుకొచ్చారు.

# రాష్ట్రంలో మొదలైన విద్యుత్ కోతలు : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్,మార్చి8(తెలంగాణ వీణ):




రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నిత్యం ఏదో ఒక చోట కరెంట్ కోతలు ఉంటూనే ఉన్నాయి. అదేదో నిమిషాల పాటు కాదు.. గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోతోంది. ఈ కారణంగా అటు అన్నదాతలు, ఇటు పరిశ్రమల వారితో పాటు సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కరెంట్ కోతలపై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా తీవ్రంగా స్పందించారు. ఈ రోజు హైదరాబాద్‌లో నేనుండే బండ్లగూడ ఏరియాలో రెండు గంటల్లో ఆరు (6) సార్లు కరెంటు పోయింది!! రేవంత్ గారు.. మీరు కోతలు-ఎగవేతల సీఎం కాకపోతే మరేంది? అని ప్రశ్నించారు. మీ పాలనంతా అంధకారమే అని సీఎం రేవంత్ రెడ్డిని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. ఇక కేసీఆర్ పాలనలో 24 గంటల నిరంతర కరెంటుతో పదేండ్ల పాటు గుండెలపై చెయ్యేసుకొని కంటి నిండా నిద్రపోయిన రైతన్నకు.. కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నది రేవంత్ సర్కార్. కాంగ్రెస్ వచ్చిన ఏడాదిలోనే వ్యవస్థలన్నీ అస్తవ్యస్తం కావడంతో ఓవైపు భూగర్భ జలాలు అడుగంటి, మరోవైపు కరెంటు కోతలతో పంటలకు నీళ్లందక పచ్చని పొలాలు ఎండిపోయి దిక్కుతోచని స్థితిలో తెలంగాణ రైతాంగం ఉండిపోయింది. కడుపుమండి అన్నదాతలు రోడ్డెక్కుతున్నారు.

# జనగణనతో తేలనున్న అసలు జనాభా

## జనాభా ప్రాతిపదికన ప్రణాళికలు అవసరం

న్యూఢిల్లీ,మార్చి8(తెలంగాణ వీణ):

మన దేశంలో చివరిసారిగా 2011లో జనగణన జరిగింది. మళ్లీ 2021లో జనగణన జరగాల్సి ఉండగా, కరోనా కారణంగా వాయిదా పడింది. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకారం 2025 మొదటి త్రైమాసికంలో జనగణన ప్రారంభం కానున్నది. అందు బాటులో ఉన్న ఆధునిక సాంకేతికత, డిజిటల్ గవర్నెన్స్ వల్ల ఏడాదిలోగా పక్రియ సమర్థవంతంగా పూర్తవు తుందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. సకాలంలో జనగణన పూర్తయితే దేశంలో జనాభా సంఖ్య తేలనుంది. అందులో స్త్రీపురుష జనాభా వివరాలు వస్తాయి. దీని ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సి ఉంటుంది. దీంతోపాటే నియోజకవర్గాల పునర్విభజనకు కూడా మార్గం సుగమం అవుతుందని రాజకీయ పార్టీల ఆశగా ఉంది. ఎలాగూ జనగణన తప్పదు కనుక అనేక కీలక అంశాలపైనా శాశ్వత నిర్ణయాలు తీసుకోవాల్సిన అసవరం ఉంది. దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను దృష్టిలో పెట్టుకుని అవసరమైన మేరకు రాజ్యాంగ సవరణలను ఆమోదించుకోవాలి. ఒకేదేశం ఒకేచట్టం ఇందులో ప్రధాన మైనది. జనాభా నియంత్రణ కూడా అంతే ప్రధానమైనది. వనరులు తగ్గిపోతున్న క్రమంలో జనాభా నియంత్రణ లేకుండా సాగితే దేశంలో అరాచకం ప్రబలే ఆస్కారం ఉంది. దీనిని గమనించి కేంద్రం చర్యలు తీసుకుంటే మంచిది.అలాగే కాంగ్రెస్ పార్టీ కులగణనతో దేశంలో విభజన రాజకీయాలు చేస్తోంది. దీనిపైనా స్పష్టత రావాల్సి ఉంది. కులాలను పక్కన పెట్టేలా కఠిన రాజ్యాంగ చర్యలకు ఉపక్ర మించాలి. కులాల పేరుతో దేశాన్ని చీల్చే ప్రక్రియ సరైనది కాదు. ఆధునిక సమాజంలో ఇంకా కులాలను పట్టుకుని వేళ్లాడడం కూడా అంతమంచిది కాదు. ప్రజల్లో ఆడా,మగా, ఉన్నవారు, లేని వారు అన్న విభజన రేఖలు మాత్రమే ఉండాలి. వాటి ఆధారంగానే అన్ని రకాల ప్రయోజనాలు, కార్యక్రమాలు అమలు కావాలి. మొత్తంగా పదేళ్లుగా ఈ అంశాలపై ఊరిస్తూ వచ్చిన మోడీ ఇప్పటికైనా కఠిన నిర్ణయాలతో ముందుకు సాగితేనే దేశంలో అలజడి లేకుండా ప్రశాంతంగా సాగగలదు. జనాభ నియంత్రణ కేవలం హిందువులకే అన్న పద్ధతిలో సాగడం మంచిపద్ధతి కాదు. ఇకపోతే జమిలి ఎన్నికలకు ముందే జనాభా గణన చేపట్టాలి. దేశంలో ఆరోవేలుగా ఉన్న గవర్నర్ వ్యవస్థలను రద్దు చేయాలి. పంచాయితీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయాలి. ఎంపిటిసిలు, జడ్పీటీసీల వ్యవస్థలను ఎత్తేయాలి. పంచాయితీలకే గ్రామాల అభివృద్ధి బాధ్యతను చట్టబద్ధంగా అప్పగించాలి. కేంద్రం నిధులు విడుదల చేస్తున్నా..అవి సక్రమంగా వినయోగించడం లేదు. దీంతో గ్రామాలు ఏమాత్రం అభివృద్ధి చెందకుండా వట్టి పోతున్నాయి. ఇకపోతే వచ్చే ఏడాది జనగణన పక్రియను చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో పలు అంశాలు తెరపైకి వస్తున్నాయి. అందు లో ఒకటి మహిళా రిజర్వేషన్ చట్టం కాగా, రెండోది లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశం. వీటిపై స్పష్ట రావాల్సి ఉంది. ఈ పార్లమెంట్ సమావేశాల్లో వీటిపై చర్చకు బిజెపి సిద్ధంగా ఉందా లేదా అన్నది ముఖ్యం.

# ఎపి విభజన చట్టం మేరకు సీట్లు పెంచాల్సిందే

## పదేళ్లయినా నేటికీ అమలు కాని నియోజకవర్గాల పెంపు

## డీలిమిటేషన్‌తో న్యాయం జరుగుతుందా అన్న అనుమానం

న్యూఢిల్లీ,మార్చి8(తెలంగాణ వీణ)):

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 ప్రకారం.. ఏపీ శాసనసభ స్థానాలను 175 నుంచి 225కు, తెలంగాణ అసెంబ్లీ స్థానాలను 119 నుంచి 153కు పెంచాల్సి ఉంది. ఈ మేరకు అప్పటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం హామీ కూడా ఇచ్చింది. అయితే విభజన హామీలన్నీ గాలికి పోయాయి.ఈ క్రమంలో ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన కమిషన్ విభజన చట్టాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉన్నది. నియోజక వర్గాల పునర్విభజన సమగ్రంగా జరగాలంటే జనాభాతో పాటు అభివృద్ధి సూచికలు, ప్రాంతాల సరిహద్దులను కూడా తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలి. నియోజక వర్గాల పునర్విభజన చేస్తే అన్ని ప్రాంతాలు, వర్గాల అభిప్రాయాలు తీసుకుంటే మంచిది. అయితే జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తే తమకు అన్యాయం జరుగుతుందని దక్షిణాది రాష్ట్రాలు గగ్గోలు పెడుతు న్నాయి. 1973లో వివిధ రాష్ట్రాలకు ఏ నిష్పత్తి ప్రకారం సీట్లను కేటాయించారో ఆ విధంగానే ఇప్పుడు కూడా అలాంటి నియమాలు, నిబంధనలను పాటించాలని కోరు కుంటున్నాయి. ఒకవేళ లోక్‌సభ సీట్లు పెంచాల్సివచ్చినా అదే నిష్పత్తితో అన్ని రాష్ట్రాలకు సమంగా వర్తింప చేయాలని కూడా అంటు న్నాయి. జనగణన పూర్తయిన వెంటనే నియోజక వర్గాల పునర్విభజన పక్రియను చేపట్టాలి. లోక్‌సభ, శాసనసభల సీట్లకు సంబంధించి గ్రామీణ, నగర ప్రాంతాలను దృష్టిలో పెట్టుకోవాలి. నియోజకవర్గాల పునర్విభజన జరిగి, అందరికీ సమాన ప్రాతినిధ్యం కల్పించాలని సూచిస్తున్నాయి. అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే కేంద్రంలోని మోదీ సర్కార్ జాతీయ, ప్రాంతీయ పార్టీలతో సమాలోచనలు జరిపి వారి అభిప్రాయాలు కూడా తీసుకుంటే మంచిది. 1951 జనగణన లెక్కల ఆధారంగా మొదటిసారి డీలిమిటేషన్ పక్రియ జరిగింది. దేశంలో ఎన్నికల వ్యవస్థకు స్పష్టమైన రూపం తీసుకొచ్చేందుకుగాను మొదటి విడత కసరత్తు జరిగింది. ఆ తర్వాత 1961 జనగణన లెక్కల ఆధారంగా రెండోసారి డీలిమిటేషన్ పక్రియ జరిగింది. తద్వారా స్వాతంత్ర్యానంతరం మొదటి దశాబ్దంలో పెరిగిన జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలకు మరింత కచ్చితమైన రూపం తీసు కొచ్చారు. రెండో విడత నియోజకవర్గాల పునర్విభజన ద్వారా లోక్‌సభ స్థానాలను 494 నుంచి 522కు పెంచారు. అలాగే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల శాసన సభల స్థానాలను 3,771గా నిర్ణయించారు. ఆ తర్వాత 1971 జనగణన ఆధారంగా 1973లో మూడో విడత నియోజకవర్గాల పునర్విభజన చేపట్టారు. ఈసారి లోక్‌సభ స్థానాలను 522 నుంచి 543కి పెంచి, అసెంబ్లీల స్థానాలను 3771 నుంచి 3,997గా ఖరారు చేశారు. అంతేకాకుండా 2001 వరకు లోక్‌సభ స్థానాలను యథాతథంగా ఉంచాలని 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేశారు. మళ్లీ మూడు దశాబ్దాల తర్వాత 2001 జనాభా లెక్కల ఆధారంగా 2002 డీలిమిటేషన్ చట్టాన్ని తీసుకొచ్చారు. కానీ, లోక్‌సభ స్థానాల సరిహద్దులను మాత్రమే మార్చి, సీట్ల సంఖ్యను మాత్రం యథాతథంగా కొనసాగించారు. అంతేకాదు, 2026 వరకు డీలిమిటేషన్ పక్రియ చేపట్టకూడదని కూడా నిర్ణయించారు. కొత్త రాష్ట్రాలు ఏర్పడినందున అసెంబ్లీ స్థానాలను మాత్రం 4,123కి పెంచారు. అలాగే 1971 జనగణన ఆధారంగా చేపట్టిన పునర్విభజనతో నిర్ణయించిన లోక్‌సభ సీట్ల సంఖ్య 2026 తర్వాత మొదటిసారి జరిగే జనగణన వరకు యథా తథంగా ఉండాలని 84వ రాజ్యాంగ సవరణ ద్వారా నిర్ణయించారు. ఇప్పుడు జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లు పెంచితే దక్షిణాది రాష్ట్రాల్లో తక్కువ సంఖ్యలో, ఉత్తరాది రాష్ట్రాల్లో ఎక్కువ సంఖ్యలో సీట్లు పెరిగే అవకాశం ఉన్నది. 2026లో జరిగే నియోజక వర్గాల పునర్విభజనలో ఈ అంశం వివాదాస్పదంగా మారే సూచనలూ కన్పిస్తున్నాయి. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలకు చెందిన అనేక మంది రాజకీయ నాయకులు ఈ అంశంపై గళమెత్తుతున్నారు. 1973లో జరిగిన పునర్విభజన తరహాలోనే రాష్ట్రాలకు లోక్‌సభ సీట్ల సంఖ్యను కేటాయించాలని వారు వాదిస్తున్నారు.

# పెళ్లి జరగాల్సిన ఇంట్లో విషాదం

## బలవన్మరణానికి పాల్పడిన వరుడు

## శోకసంద్రంలో

## మునిగిపోయిన కుటుంబం

జగిత్యాల,మార్చి8(తెలంగాణ వీణ):

పెళ్లితో కళకళలాడాల్సి ఇళ్లు కాస్త బంధువుల రోదనలతో నిండిపోయింది. పెళ్లిపీటలు ఎక్కాల్సిన వరుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. పచ్చని పందిరిలో అంగరంగ వైభవంగా జరగాల్సి పెళ్లి.. వరుడి ఆత్మహత్యతో బంధువుల రోదనలతో మునిగిపోయింది. అప్పటి వరకు ఆనందంగా గడిపిన ఆ కుటుంబం ఒక్కసారిగా శోకసంద్రంలో మునిగిపోయింది. జగిత్యాల జిల్లాలో జరిగిన ఈ ఘటన అందరినీ కలిచివేస్తోంది. వెల్లుల్ల గ్రామానికి చెందిన కిరణ్‌కు వారం క్రితమే నిశ్చితార్థం జరిగింది. ఆదివారం ఉదయం పెళ్లి జరగాల్సి ఉంది. పెళ్లికి అన్ని కార్యక్రమాలు కూడా పూర్తి అయ్యాయి. రెండు మూడు రోజుల క్రితమే కిరణ్ ఫోటో షూట్‌కు కూడా వెళ్లాడు. అంతాబాగానే ఉందనుకున్న సమయంలో మరో 24 గంటల్లో పెళ్లిపీటలు ఎక్కాల్సిన వరుడు కిరణ్ ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అమ్మాయి తరపు, అబ్బాయి తరపు అంతా బాగానే ఉందని కుటుంబసభ్యులు చెబుతున్నారు. అయితే కిరణ్‌ను ఎవరైనా ఎగతాలి చేశారా లేక ఇంకేదైనా కారణమా అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. వరుడి బలవన్మరణంతో రెండు కుటుంబాల్లో కూడా విషాదఛాయలు అలముకున్నాయి. మరికొద్దిగంటల్లో పెళ్లిపీటలపై కూర్చోవాల్సిన వరుడు కిరణ్ ఇలా సూసైడ్ చేసుకోవడంతో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.
భట్టి అధ్యక్షతన అఖిలపక్షం సమావేశం

# మహిళలంటే సమాజంలో చిన్నచూపు

## సెకండ్‌గ్రేడ్ వర్కర్స్‌లా ట్రీట్‌మెంట్

## రన్‌ఫర్ యాక్షన్ ప్రారంభించిన మంత్రి సీతక్క

హైదరాబాద్,మార్చి8(తెలంగాణ వీణ):



పురుషులు, మహిళలు అందరికీ సమానత్వం ఉండాలని, మహిళలు అంటే ప్రతి ఒక్కరిలో గౌరవం ఉండాలని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు. హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్, పీపుల్స్ ప్లాజాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ నగర పోలీసు ఆధ్వర్యంలో రన్ ఫర్ యాక్షన్ 2కె/ 5కె రన్-2025 కార్యక్రమంను మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మహిళలందరికీ అంతర్జాతీయ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. మహిళలంటే సమజంలో ఇంకా చిన్న చూపు చూస్తున్నారు.. మహిళలు అంటే సెకండ్ గ్రేడ్ వర్కర్స్ లా చూస్తున్నారని అన్నారు. ఆపదలో ఉన్న మహిళలు, అమ్మాయిలను ఆదుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో మహిల వ్యక్తిత్వం వికాసం కోరుకోవాలి.. సమాజంలో మహిళలను ఎదుగనిద్దం, కాపాడుదామని మంత్రి సీతక్క తెలిపారు. మరోవైపు.. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర మహిళలకు చేయూత అందిస్తున్నారని, పోలీస్ శాఖ ఫ్రీ హాండ్ ఇచ్చారని అన్నారు. రాష్ట్ర మహిళలకు ప్రభుత్వం నుంచి అమలయ్యే అన్ని హామీలను అందిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. మహిళల ఎదుగుదల గుర్తింపు కోసం అంతర్జాతీయ మహిళ దినోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళలు కష్టాలు అధిగమించి ముందుకు వెళుతున్నారు.. మహిళల భద్రత తమ బాధ్యత అని అన్నారు. మంత్రి సీతక్క ఎన్నో ఒడిదొడుకులు ఎదురుకుని ఈరోజు మన ముందు మంత్రిగా నిలబడ్డారని చెప్పారు. మహిళలు, అమ్మాయిల కోసం సిటి పోలీస్ / షీ టీమ్స్ ఎన్నో భద్రత చర్యలు తీసుకున్నాయని తెలిపారు. మహిళల భద్రత, శాంతి భద్రతలు కాపాడడంలో తాము రాజీపడమని సీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ పాల్గొన్నారు.

# హాజరుకాలేకపోతున్నానని కిషన్‌రెడ్డి సమాధానం

## సమాచారం ముందస్తుగా

## ఇస్తే బాగుంటుందని సూచన

హైదరాబాద్,మార్చి8(తెలంగాణ వీణ):

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన ఆల్ పార్టీ ఎంపీల సమావేశం శనివారం ప్రజాభవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి రావాల్సిందిగా అన్ని పార్టీల ఎంపీలతో పాటు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు స్వయంగా భట్టి విక్రమార్క ఫోన్ చేసి ఆహ్వానించారు. అయితే భట్టి ఆహ్వానంపై తెలంగాణ బీజేపీ కీలక నిర్ణయం తీసుకుంది. ఎంపీల సమావేశానికి హాజరుకాకూడదని బీజేపీ నిర్ణయించింది. ఈ మేరకు డిప్యూటీ సీఎం భట్టికి కిషన్ రెడ్డి లేఖ రాశారు. భట్టి పంపిన లేఖ ఆలస్యంగా అందిందని.. ఇప్పటికే నిర్ణయించుకున్న కార్యక్రమాల కారణంగా ఆల్ పార్టీ ఎంపీల సమావేశానికి హాజరుకాలేకపోతున్నట్లు లేఖలో కిషన్ రెడ్డి తెలిపారు. భట్టి పంపించిన ఆహ్వానం ఆలస్యంగా అందిందని... సమావేశంపై పార్టీలో చర్చించుకునే సమయం లేదని కిషన్ రెడ్డి లేఖలో తెలిపారు. ఇప్పటికే నిర్ణయించుకున్న అధికార, అనధికార కార్యక్రమాలతో ఎంపీల సమావేశానికి హాజరుకాలేకపోతున్నామని చెప్పారు. భవిష్యత్‌లో ఇలాంటి సమావేశాలు నిర్వహించాలనుకుంటే ముందస్తు సమాచారం ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు.

# అట్టహాసంగా ప్రాపర్టీషో ప్రారంభం

నిజామాబాద్, మార్చి8(తెలంగాణ వీణ):

జిల్లా కేంద్రంలోని వేణుమాల్‌లో ఏర్పాటు చేసిన ప్రాపర్టీ షో అట్టహాసంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి , బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, నమస్తే తెలంగాణ ప్రకటనల విభాగం జనరల్ మేనేజర్ ఎన్. సురేందర్ రావు హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఒకే గొడుగు కిందకు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులను, బ్యాంకర్లను, బిల్డర్స్ అండ్ డెవలపర్స్‌లను తీసుకురావడం మంచి ప్రయత్నం అని అభినందించారు. ప్రాపర్టీ షో నాలుగో ఎడిషన్ కార్యక్రమాన్ని నిజామాబాద్‌లో నమస్తే తెలంగాణ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, బిగాల గణేష్ గుప్తాలు ప్రశంసించారు.

# కర్నాటక హంపిలో దారుణం

## విదేశీ టూరిస్ట్‌పై గ్యాంగ్ రేప్-దుండగుల కోసం పోలీసుల గాలింపు

**బెంగళూరు,మార్చి8(తెలంగాణ వీణ):**

భారత్ సందర్శనకు వస్తున్న టూరిస్ట్‌లు మన అతిథులు.. వారిని గౌరవించాలనే విచక్షణ మరిచి కొందరు దుండగులు దాడులకు దిగుతున్నారు. దబ్బులు వసూలు చేయడం, గొడవలు పెట్టుకోవడంమే కాకుండా చివరికి అత్యాచారం చేసేవరకు తెగిస్తున్నారు. తాజాగా కర్ణాటకలో జరిగిన గ్యాంగ్ రేప్ సంచలనం సృష్టించింది. కర్ణాటకలో ఇజ్రాయెల్ టూరిస్ట్ (27) తో పాటు ఆమె అద్దెకు ఉంటున్న ఇంటి ఓనర్ (29) ను గ్యాంగ్ రేప్ చేశారు దుండగులు. గురువారం రాత్రి కర్ణాటకలోని హంపీలో ఈ దారుణ ఘటన జరిగింది. వీళ్లతో పాటు వచ్చిన ముగ్గురు పురుషులపై కూడా దాడులు చేసి పక్కనే ఉన్న కాలువలో పడేశారు. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం.. గురువారం రాత్రి 11.30 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. హంపీకి 4 కిలోమీటర్ల దూరంలో పర్యాటకులు ఎక్కువగా వస్తుండే సనాపూర్ చెరువు దగ్గర ఈ ఘటన జరిగింది. ఇజ్రాయెల్ మహిళా టూరిస్ట్ తో పాటు ఒడిషా, మహారాష్ట్ర, అమెరికాకు చెందిన ముగ్గురు పురుష పర్యాటకులపై దుండగులు దాడులు చేశారు . బైక్ పై వచ్చిన ముగ్గురు దుండగులు పెట్రోల్ బంక్ కు ఎటు వెళ్లాలని టూరిస్టులను అడిగారు. ఈ దగ్గరల్లో బంక్ లేదని చెప్పడంతో.. పెట్రోల్ కు డబ్బులు ఇవ్వాలని అడిగారు. 20 రూపాయలు ఇవ్వడంతో ఎక్కువ మొత్తంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. అడ్డొచ్చిన పురుష టూరిస్ట్ లను కొట్టి కాలువలో పడేశారు. ఆ తర్వాత ఇజ్రాయెల్ టూరిస్ట్ తో పాటు ఇంటి ఓనర్ ను గ్యాంగ్ రేప్ చేశారు. శుక్రవారం ఫిర్యాదు ఇవ్వడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.. టూరిస్టులు చెప్పిన వివరాల ప్రకారం దుండగులు స్థానికులు. కన్నడం, తెలుగు మాట్లాడుతున్నారు..' అని సీనియర్ పోలీసు అధికారి లోకేశ్ కుమార్ తెలిపారు. కాలువలో పడిన టూరిస్టులలో ఇద్దరు కాసేపటికి బయటికి రాగలిగారు. కానీ అందులో ఒకరు మాత్రం రాలేకపోయాడు. శుక్రవారం ఉదయం పోలీసులు కాలువలోనే ఉండిపోయిన టూరిస్ట్ బాడీని వెలికి తీశారు. టూరిస్టులందరికీ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. పర్యటన కోసం వచ్చిన అతిథులపై ఇంతటి దారుణానికి ఒడిగట్టిన దుండగుల కోసం వెదుకుతున్నారు. పోలీసులు. స్పెషల్ డాగ్ స్క్వాడ్ లను రంగంలోకి దించారు. మరో టీం అనుమానితులను విచారించే పనిలో ఉంది. ప్రభుత్వం కూడా ఈ ఘటనను సీరియస్ గా తీసుకుంది. రాష్ట్ర, దేశ పరువు తీసేలా వ్యవహరించిన దుండగులను కఠినంగా శిక్షించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

# అఖిలపక్షానికి రెండు పార్టీల డుమ్మా

### రెండు పార్టీలది ఒకటే వైఖరి అని తేలిపోయింది

### కావాలనే హాజరు కాలేందంటున్న కాంగ్రెస్

### రెండు పార్టీల తీరును ఎండగట్టేందుకు మరో అవకాశం

**హైదరాబాద్,మార్చి8(తెలంగాణ వీణ):**

కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాబట్టేందుకు, పార్లమెంటులో వివిధ అంశాలపై ఉమ్మడిగా పోరాడేందుకు ఉద్దేశించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజా భవన్‌లో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలు దూరంగా ఉండడం రాజకీయ దుమారం రేపు తోంది. ఈ రెండు పార్టీలను ఇరుకున పెట్టేలా సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రయత్నం ఫలించింది. అలాగే ఈ రెండు పార్టీలు ఒక్కటే అని ప్రచారం చేసుకునే అవకాశం వచ్చింది. ఈ రెండు పార్టీల మధ్య లోపాయకారి అవగాహన ఉందని మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బయటపడిందని ఇప్పటికే కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఇప్పుడు అఖిలపక్షానికి ఎఐఎం హాజరుకాగా, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు దూరంగా ఉన్నాయి. ముఖ్యంగా మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన, ఆర్ఆర్ఆర్‌కు నిధులు, ఫ్యూచర్ సిటీకి కేంద్రం నుంచి నిధులు రాబట్టేందుకు పార్లమెంటులో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన శనివారం ప్రజాభవన్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రావాలని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి భట్టి విక్రమార్క స్వయంగా ఫోన్ చేసి ఆహ్వానించారు. బీఆర్ఎస్ రాజ్యసభ్య సభ్యులకు కూడా ఆహ్వానం పంపారు. వీరితోపాటు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్‌ను సైతం ఆహ్వానించారు. ఉదయం ఈ మేరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఒక నోట్ విడుదల చేశారు. తాము సమావేశానికి రాలేమని, మహిళా దినోత్సవం కార్యక్రమాల్లో బిజీగా ఉన్నామని పేర్కొన్నారు. ముందుగా చెబితే ప్లాన్ చేసుకునే వారమని అన్నారు. బీజేపీ తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. పదేండ్లలో పది లక్షల కోట్ల రూపాయలను తెలంగాణ అభివృద్ధి కోసం ఖర్చు చేసిందని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తామని ప్రకటించారు. మరో వైపు బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు కూడా ఈ సమావేశానికి దూరంగా ఉన్నారు. ప్రస్తుతం కేఆర్ సురేశ్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, పార్థసారథి రెడ్డి, దామోదర్ రావు బీఆర్ఎస్ తరఫున రాజ్యసభ సభ్యులుగా కొనసాగు తున్నారు. వీళ్లు నలుగురు కూడా సమావేశానికి హాజరు కాలేదు. పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయం మేరకే సమావేశానికి దూరంగా ఉన్నట్టు చెబుతున్నారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ నుంచి గెలుపొందిన లోక్ సభ సభ్యులు, రాజ్యసభ ఎంపీలు సమావేశానికి హాజరయ్యారు. వీరితో పాటు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ వచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని, కేంద్ర మంత్రులను పలుమార్లు కలిసి విజ్ఞాపన పత్రాలు సమర్పించారు. ముఖ్యంగా మూసీ నది ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు, ఫ్యూచర్ సిటీతో పాలు ఐటీఐఆర్, ఐఐఎం, బయ్యారం ఉక్కు పరిశ్రమ తదితర అంశాలను ప్రస్తావించారు. వినతి పత్రాలు తీసుకుంటున్న కేంద్ర ప్రభుత్వం నిధుల మంజూరు విషయాన్ని అటకెక్కించింది. దీంతో కేంద్ర మంత్రులు ఇద్దరున్నా నిధులు తేవడం లేదంటూ సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు చేశారు. మెట్రో విస్తరణకు, మూసీ ప్రక్షాళను కిషన్ రెడ్డే అడ్డుపడు తున్నారంటూ ఫైర్ అయ్యారు. మూసీ ప్రక్షాళన చేస్తే మొదటి తట్ట తానే మోస్తానని, తాను అడ్డుపడటం లేదని కిషన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ఆర్ఆర్ఆర్ అలైన్ మెంట్ మార్చుకుంటే బాగుండేదనే అభిప్రాయం వ్యక్తం కూడా చేశారు. మెట్రోకు తాను అడ్డుకాదని క్లారిటీ ఇచ్చారు. సమావేశానికి హాజరైతే ఇటు బీజేపీ, అటు బీఆర్ఎస్ తమ పార్టీ స్టాండ్‌ను కచ్చితంగా చెప్పాల్సి ఉంటుంది. అందుకే ఈ రెండు పార్టీల నేతలు హాజరు కాలేదని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. అయితే ది కాంగ్రెస్ విమర్శలకు పదను పెట్టేలా ఉంటుందని కూడా అంటున్నారు.

# నేటినుంచి శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు

### భారీగా ఏర్పట్లు చేసిన తిరుమల అధికారులు

### ఉత్సవాల నేపథ్యంలో ఆర్జిత సేవలు రద్దు

**తిరుమల,మార్చి8(తెలంగాణ వీణ):**

శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. 9వ తేదీఆదివారం రాత్రి 7 గంటలకు తెప్పోత్సవాలు ప్రారంభమవుతాయి. 13వ తేది వరకు రాత్రి 7 నుంచి 8 గంటల వరకు స్వామి, అమ్మవార్లు పుష్కరిణిలో ఆనందవిహారం చేస్తారు. ఏటా ఫాల్గుణ మాసంలో శుద్ధ ఏకాదశినాడు ప్రారంభమయ్యే తెప్పోత్సవాలు పౌర్ణమి వరకు జరుగుతాయి. ఇందుకోసం ఇంజినీరింగ్ అధికారులు తెప్పను సిద్ధం చేసి విద్యుద్దీపాలతో సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు.

GS9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# సానుకూల దృక్పథం..మితాహారం

### నిరంతరంగా పనిలో నిమగ్నం కావడం

### ఇవే తన ఆరోగ్య రహస్యాలు..చంద్రబాబు

**ఒంగోలు,మార్చి8(తెలంగాణ వీణ):**

ఈ వయసులో ఇంత ఆరోగ్యంగా,ప్రశాంతంగా ఎలా ఉండగలుగుతున్నా నంటే... అందుకు పాజిటివ్ దృక్పథం అని సిఎం చంద్రబాబు సమాధానం ఇచ్చారు. ఓ వైద్య విద్యార్థిని అడిగిన ప్రశ్నకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆసక్తికర సమాధానమిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా మార్కాపురంలో నిర్వహించిన మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్ధవీడుకు చెందిన వైద్య విద్యార్థిని తరణి.. చంద్రబాబు ఆరోగ్యంపై ప్రశ్నలు వేశారు. దీంతో సీఎం తన ఆరోగ్య సూత్రాలను వివరించారు. 'నిద్ర లేచిన దగ్గర నుంచి పడుకొనే వరకూ పనిలోనే ఉంటాను. మీ కన్నా చురుగ్గా, కొంత మంది యువకుల కన్నా ముందు చూపుతో ఉంటా. ప్రజలకు మంచి చేయాలనే స్వార్థం ఉంది. ఆ మంచి పేరు దక్కించుకోవాలని నిరంతరం ఆలోచిస్తా. అందువల్ల ఎప్పుడూ పాజిటివ్ ఆలోచనలతోనే ఉంటా. మన నాలుకే మన శత్రువు. మిఠాయిలు చూస్తే తినాలనిపిస్తుంది.. అలా నియంత్రణ కోల్పోతే మధుమేహం వస్తుంది. అక్కడితో ఆగదు మరికొన్ని వ్యాధులు వస్తాయి. అందువల్ల ఆహారాన్ని మితంగా తీసుకోవాలి. చాలా వరకు మందులకు అలవాటు పడకూడదు. ఒకసారి శరీరం మందులకు అలవాటు పడితే డోస్ పెంచుకుంటూ పోవాల్సిందే. దాని వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వచ్చే అవకాశముంది. మన ఆరోగ్యం పట్ల నిత్యం పర్యవేక్షణ ఉండాలి. నేను ఓ ఉంగరాన్ని ధరిస్తా. ఇది ఎలక్ట్రానిక్ డివైజ్.. నా ఆరోగ్య సమాచారాన్ని పర్యవేక్షిస్తుంది. ఆరోగ్యం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కార్యక్రమం రూపొందిస్తున్నానని చంద్రబాబు వివరించారు. 'గతంలో అధిక సంతానం వద్దని తానే చెప్పాను. దేశం కోసం అలా చెప్పాల్సి వచ్చింది. ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. పిల్లలను కనాలని చెబుతున్నాను. ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులకు ఇద్దరి వరకే ప్రసూతి సెలవులు ఉన్నాయి. ఇకపై ఎంత మంది పిల్లలకైనా ప్రసూతి సెలవులు ఇస్తాం. వీటితోపాటు ఇతర ప్రయోజనాలనూ కల్పిస్తాం. ఎంత మంది పిల్లలు చదువుకుంటే అంతమందికీ 'తల్లికి వందనం' పథకం లబ్ది చేకూరేలా చర్యలు తీసుకుంటాం' అని సీఎం తెలిపారు.

# పోసానికి వరుస షాక్‌లు

### 20 వరకు రిమాండ్ విధించిన విజయవాడ కోర్టు

**విజయవాడ,మార్చి8(తెలంగాణ వీణ):**

సినీ నటుడు పోసాని కృష్ణ మురళికి మరో షాక్ తగిలినట్టు అయ్యింది.. పోసానికి ఈ నెల 20వ తేదీ వరకు విజయవాడలోని సీఎంఎం కోర్టు రిమాండ్ విధించింది.శనివారం సీఎంఎం కోర్టులో పోసానిని పోలీసులు హాజరు పరిచారు.. అయితే, తనపై అక్రమంగా కేసులు పెట్టారని న్యాయాధికారికి చెప్పారు పోసాని.. ఒకే విధమైన కేసులతో అన్ని ప్రాంతాలు తిప్పుతున్నారన్న ఆవేదన వ్యక్తం చేశారు..

# సినీ, నిజజీవితంలో వారి పాత్ర మరువలేను

### మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన చిరు

**హైదరాబాద్,మార్చి8(తెలంగాణ వీణ):**

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని చిరంజీవి తన సినీ జీవితంలో భాగ్యవాములుగా ఉన్న హీరోయిన్‌లకు, నిజజీవితంలో అసలు హీరోయిన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మెగా ఉమెన్స్ పేరుతో స్పెషల్ ఇంటర్వ్యూ విడుదలైంది. అమ్మ అంజనాదేవి, సోదరీమణులు, సోదరుడు నాగబాబుతో చిరంజీవి ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. తన జీవితానికి సంబంధించి ఎన్నో విశేషాలు పంచుకున్నారు.చిన్నతనం నుంచి మా తల్లిదండ్రులు మాకు స్వేచ్ఛను ఇచ్చారు. సినిమాల్లోకి వెళ్తానంటే కాస్త భయపడినప్పటికీ కాదని మాత్రం చెప్పలేదు. వాళ్లు ఇచ్చిన స్వేచ్ఛ వల్లే మరింత బాధ్యతాయుతంగా ముందుకుసాగాను. షూటింగ్స్‌లో అలసిపోయి వచ్చినప్పుడు నాన్న నాకెంతో సపోర్ట్‌గా ఉండేవారు. అమ్మలా నన్ను చేరదీసేవారు. 'గూండా' షూటింగ్ సమయంలో ట్రైన్ సీక్వెన్స్ చేస్తున్నప్పుడు నాన్న అక్కడే ఉన్నారు. షాట్ పూర్తికాగానే నాపై కోప్పడ్డారు. 'ఎందుకు ఇలాంటివి అన్నీ చేస్తుంటావ్' అని కేకలు వేశారు. మరేం ఫర్వాలేదని నేను నచ్చజెప్పినప్పటికీ.. 'రేపు నీకొక కొడుకు పుట్టి.. వాడు ఇలాంటివి చేస్తుంటే నా భయం ఏమిటో నీకు తెలుస్తుంది' అనేవారు. 'మగధీర' షూట్‌లో గుర్రంపై నుంచి చరణ్ పడిపోయాడు అని విన్నప్పుడు.. ఆ రోజుల్లో నాన్న నా విషయంలో ఏవిధంగా ఫీలయ్యారో మొదటిసారి నాకు చరణ్ విషయంలో అలాంటి కంగారు వచ్చింది. ఆ సినిమా చిత్రీకరణ సమయంలో పీటర్ హెయిన్స్ ఒక స్టంట్ చేస్తూ కిందపడిపోతే ఏడెనిమిది నెలల పాటు ఆస్పత్రిలోనే ఉన్నాడు. చరణ్‌కు ఏమవుతుందోనని నేనెంతో భయపడ్డాను. తన సినీ జీవితంలో ఎందరో హీరోయిన్ల కారణంగా తన పాత్రలకు ప్రతిభ వచ్చిందన్నారు. వారికి తాను కృతజ్ఞుడనని, వారికి ప్రత్యేకంగా విమెన్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.



# హోలీరోజే తొలి చంద్రగ్రహణం

### భారత్‌పై ప్రభావం లేదంటున్న పండితులు

**తిరుమల,మార్చి8(తెలంగాణ వీణ):**

ఈ ఏడాది తొలి చంద్రగ్రహణం హోలీ రోజు ఏర్పడుతుంది. జ్యోతిష్యం ప్రకారం ఈ గ్రహణం ప్రభావం భారతదేశంపై ఏమాత్రం ఉండదని జ్యోతిష్యులు అంటున్నారు.. 2025లో తొలిసారి మార్చి14న హోలీ పండుగ రోజే సంపూర్ణ చంద్ర గ్రహణం ఏర్పడుతుంది. భారత కాలమానం ప్రకారం ఈ చంద్రగ్రహణం అనేది ఉదయం 9 గంటల 27 నిమిషాలకు ప్రారంభమై, ఉదయం 11 గంటల 56 నిమిషాలకు సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడుతుంది. మధ్యాహ్నం 3:29 వరకు ఈ గ్రహణం ఉంటుంది. అయితే చాలా మందిలో హోలీ పండుగ రోజే చంద్రగ్రహణం ఏర్పడుతుండటంతో పండగ జరుపుకోవడంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కానీ, భారత దేశంపై ఈ చంద్రగ్రహణ ప్రభావం ఉండదంటున్నారు పండితులు. గ్రహణం పగటి సమయంలో ఏర్పడుతుండటంతో, దీని ప్రభావం భారతదేశంపై ఏమాత్రం ఉండదంటున్నారు. ఇది ఎక్కువగా ఉత్తర అమెరికా, పశ్చిమ ఆఫ్రికాలో కనిపిస్తుంది. కనుక ఎలాంటి ఇబ్బందులు లేకుండా మార్చి 13న హోలికా దహనం, మార్చి 14న హోలీ పండుగను జరుపుకోవచ్చని సూచిస్తున్నారు. అంతే కాకుండా గ్రహణం ప్రభావం మన దేశంపై ఉండకపోవడం వలన మేషం నుంచి మీన రాశి వరకు ఏ రాశి వారైనా సరే.. వారిపై ఎలాంటి ప్రభావం ఉండని కొందరు పండితులు చెబుతున్నారు.

# చైనా, పాక్‌ల మధ్య కుట్రపూరిత బంధం

### ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,మార్చి8(తెలంగాణ వీణ):**

చైనా, పాకిస్థాన్‌ను ఉద్దేశించి ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ రెండింటి మధ్య ఉన్న కుట్రపూరిత సంబంధాలను భారత్ తప్పక అంగీకరించాలన్నారు. ఈమేరకు ఒక జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. 'వర్చువల్ డొమైన్‌లో ఆ రెండు దేశాల మధ్య బంధం వందశాతంగా ఉంది. భౌతికంగా పరిశీలిస్తే.. చైనాలో తయారైన మిలిటరీ ఉత్పత్తులను పాక్ వినియోగిస్తోంది. రెండువైపుల నుంచి యుద్ధ ముప్పు ఉందనేది వాస్తవం. అలాగే వేసవి సమీపిస్తున్నకొద్దీ జమ్మూకశ్మీర్‌లో చొరబాట్లు పెరిగే అవకాశం ఉంది. సరిహద్దుల వెంబడి చొరబాట్లు తగ్గే సూచనలు కనిపించడం లేదు. ఉగ్రవాదుల కదలికలు పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో భారత్ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది' అని ద్వివేది వెల్లడించారు. ఇక, ఉగ్రవాద కట్టడికి భారత సైన్యం గట్టి చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఈవిషయంలో గణనీయమైన పురోగతి సాధించినట్లు తెలిపారు. 2018 నుంచి ఉగ్రవాద ఘటనల సంఖ్య 83 శాతం తగ్గాయన్నారు. కేవలం 45 మంది మాత్రమే ఉగ్ర కార్యకలాపాల వైపు ఆకర్షితులయ్యారని చెప్పారు. సైన్యం చర్యలతో పర్యటకం పెరిగిందన్నారు.

# రైల్వే పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు ఇవ్వండి

### కాజీపేట కేంద్రంగా డివిజన్ ఏర్పాటు చేయాలి

### రైల్వేశాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌కు రాష్ట్ర మంత్రులు వినతి

**హైదరాబాద్,మార్చి8(తెలంగాణ వీణ):**

రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు ఇవ్వాలని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌కు రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, వరంగల్ ఎంపీ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని కోరారు. కాజీపేట కేంద్రంగా డివిజన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మహబూబ్ నగర్ జిల్లా దివిటిపల్లిలో జరిగే కార్యక్రమానికి హాజరవుతున్న ఆయనను శనివారం శంషాబాద్ విమానాశ్రయంలో రాష్ట్ర మంత్రులు కలిశారు. దాదాపు అరగంట సేపు రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులపై చర్చించారు. మంత్రుల విజ్ఞప్తిపై అశ్విన్ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ఎంపీ కడియం కావ్య విజ్ఞప్తి మేరకు వరంగల్ కు రింగ్ రోడ్డు ఇస్తామని మంత్రి ఒప్పుకున్నారని చెప్పారు. కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని కోరినట్టు చెప్పారు. వికారాబాద్ రైల్వేలైన్ పెండింగ్‌లో ఉందని, డోర్నకల్-భద్రాచలం రైల్వే లైన్ పెండింగ్ లో ఉందని చెప్పారు. నస్కల్-హసన్ పర్తి- చింతలపల్లి లైన్ గురించి అడిగామన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వరంగల్ ను అభివృద్ధి చేస్తామని మాటలతో కోటలు కట్టింది తప్ప పని చేయలేదన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. దశాబ్దాల కాలంగా పెండింగ్లో ఉన్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ రైల్వే డివిజన్ సహా తదితర అంశాలపై విజ్ఞప్తి చేశామని చెప్పారు. బీజేపీ తరఫున కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కోరారు.

# విరాట్ కోహ్లీకి గాయం

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్ మ్యాచ్ కు రంగం సిద్ధమైంది. ఈ ఫైనల్ లో భారత్ – న్యూజిలాండ్ తలపడున్నాయి. ఈ పోరులో టీమిండియా స్టార్స్ కోహ్లీ, రోహిత్ అదిరే ప్రదర్శన చేయాలని భారత క్రికెట్ అభిమానులంతా బలంగా ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలో క్రికెట్ ఫ్యాన్స్ ను టెన్షన్ లో పడేసే బిగ్ న్యూస్ ఒకటి బయటకు వచ్చింది.భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి గాయమైనట్లు తెలిసింది. ఫైనల్ మ్యాచ్ కోసం విరాట్ ప్రాక్టీస్ చేస్తుండగా.. నెట్ బౌలర్ వేసిన బంతి తగిలి గాయం అయిందట. ఆ బౌలర్ సంధించిన బంతి నేరుగా విరాట్ కోహ్లీ మోకాలికి తాకినట్లు సమాచారం అందుతోంది. దీంతో వెంటనే విరాట్ కు ప్రైమరీ ట్రీట్మెంట్ ఇచ్చి బ్యాండేజీ వేశారట. ప్రస్తుతం ఈ విషయం గురించి ఇంగ్లీష్ మీడియాలో జోరుగా వార్తలు వస్తున్నాయి.అయితే విరాట్ కోహ్లీ నడవగలిగే పరిస్థితిలోనే ఉన్నాడని క్రికెట్ వర్గాల నుంచి సమాచారం అందుతోంది. ఫైనల్ మ్యాచ్ లో ఎటువంటి ఇబ్బంది లేకుండానే కోహ్లీ ఆడతాడని అంటున్నారు. అయినప్పటికీ విరాట్ కోహ్లీకి గాయం అయిందనే విషయం తెలియగానే అభిమానులంతా కాస్త ఆందోళన చెందుతున్నారు. విరాట్ త్వరగా కోలుకుని ఫైనల్ మ్యాచ్ ఆడాలని, అద్భుత ప్రదర్శన చేసి భారత జట్టును విజయతీరాలకు తీసుకెళ్లాలని ప్రార్థనలు చేస్తున్నారు. కాగా, ఫైనల్ మ్యాచ్ ను జియో హాట్ స్టార్ లో ఫ్రీగానే చూడొచ్చు. లేదంటే స్టార్ స్పోర్ట్స్, స్పోర్ట్స్ 18 ఛానల్స్ లోనూ వీక్షించొచ్చు.



## కేన్, మిచెల్ శాంట్నర్‌లతో జాగ్రత్త

### దుబాయ్ పిచ్‌పై శాంట్నర్ బాగా ప్రభావం చూపిస్తాడు

### రోహిత్ సేనకు దినేశ్ కార్తిక్ సూచన

గత కొద్ది రోజులుగా ఎంతో ఉత్కంఠగా సాగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీ పోరు తుది దశకు చేరుకుంది. ఈ క్రమంలో ఆదివారమే ఈ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ అట్టహాసంగా జరగనుంది. ఇక దుబాయ్ వేదికగా జరగనున్న ఈ హైవోల్టేజీ మ్యాచ్‌లో భారత్, న్యూజిలాండ్ పోటీపడనున్నాయి. అయితే వరుసగా మూడోసారి ఫైనల్‌కు చేరిన టీమ్‌ఇండియా ఇప్పుడు ఎలాగైనా టైటిల్‌ను దక్కించుకోవాలనే కసితో బరిలోకి దిగనుంది. మరోవైపు, స్టార్ ప్లేయర్లతో న్యూజిలాండ్ టీమ్? బలంగా కనిపిస్తోంది. దీంతో మ్యాచ్ హోరాహోరీగా సాగడం ఖాయమంటూ క్రిడా విశ్లేషకులు అంటున్నారు. ఈ క్రమంలో టీమ్‌ఇండియా మాజీ వికెట్ కీపర్ దినేశ్ కార్తిక్ తమ జట్టుకు కీలక సూచనలిచ్చాడు. న్యూజిలాండ్?లోని కేన్ విలియమ్సన్, మిచెల్ శాంట్నర్‌లతో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించాడు. టోర్నీలో ఇప్పటివరకు భారత్? ఆధిపత్యాన్ని కొనసాగించిందని, అయితే న్యూజిలాండ్ మాత్రం తమ టాప్ ఆర్డర్‌ను ముఖ్యంగా విలియమ్సన్‌ను తక్కువ అంచనా వేయొద్దంటూ పేర్కొన్నాడు. స్పిన్‌కు అనుకూలించే దుబాయ్ పిచ్‌పై శాంట్నర్ బాగా ప్రభావం చూపిస్తాడని, అతని బౌలింగ్‌లో టీమ్‌ఇండియా బ్యాటర్లు జాగ్రత్తగా ఆడాలని సూచించాడు."నేను కేన్ విలియమ్సన్ విషయంలో చాలా ఆందోళన చెందుతున్నాను. ఎందుకంటే అతడు క్రీజులో పాతుకుపోయి మరీ మిడిల్ ఓవర్లలో చక్కగా బ్యాటింగ్ చేయగలడు. శాంట్నర్ నుంచి కూడా మనకు బాగానే ముప్పు ఉంది. దుబాయ్ పిచ్‌లు కూడా స్పిన్‌కు బాగా అనుకూలిస్తాయి. అందుకే శాంట్నర్ తన స్పిన్‌తో బ్యాటర్లకు అవకాశం ఇవ్వడు. వాళ్లను చాలా తెలివిగానే బోల్తా కొట్టిస్తాడు.




# ముంబై ఇండియన్స్ కు ఎదురు దెబ్బ

### గాయం నుంచి ఇంకా కోలుకోని బుమ్రా..

### పలు మ్యాచ్ లకు దూరమయ్యే అవకాశం

ఐపీఎల్ 2025 ప్రారంభానికి ముందే ఐదుసార్లు చాంపియన్స్ ముంబై ఇండియన్స్ కు ఎదురు దెబ్బ తగిలేలా ఉంది. ఆ జట్టు స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా.. గాయం నుంచి ఇంకా కోలుకోలేదని తెలుస్తోంది. గత జనవరిలో సిడ్నీలో జరిగిన ఐదో టెస్టులో గాయపడిన బుమ్రా.. అప్పటి నుంచి విశ్రాంతి తీసుకుంటున్నాడు. వెన్నునొప్పితో బాధపడుతున్న బుమ్రా.. బెంగళూరులోని ఎన్సీఏలో చికిత్స తీసుకుంటున్నాడు. అలాగే అక్కడే బౌలింగ్ ప్రాక్టీస్ కూడా మొదలు పెట్టాడు. అయితే ఏప్రిల్ నెల తొలి వారం వరకు బుమ్రా మెగాటోర్నీలో బౌలింగ్ చేసే అవకాశం లేదని తెలుస్తోంది. దీంతో ఫ్రాంచైజీ వర్గాలు కాస్త టెన్షన్ పడుతున్నాయి. నిజానికి బుమ్రా.. బీసీసీఐ మెడికల్ టీమ్ అండర్లో ఉన్నాడు. వాళ్లు అతనికి కాస్త కాస్త వర్క్ లోడ్ పెంచుతూ ఫుల్ ఫిట్ గా అయ్యేందుకు ట్రై చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బుమ్రా.. పూర్తి స్థాయిలో ఫిట్ అయి మెడికల్ టీం నుంచి క్లియరెన్స్ వస్తేనే తను ఐపీఎల్లో బరిలోకి దిగుతాడని తెలుస్తోంది. వచ్చే జూన్ నుంచి ఇంగ్లాండ్ లో భారత్ సుదీర్ఘంగా పర్యటిస్తుంది. ఈ పర్యటనలో ఐదు టెస్టులు ఆడనుంది. 2027 ఐసీసీ టెస్టు చాంపియన్ షిప్ ఫైనల్లో చేరాలంటే ప్రతి మ్యాచ్ ఇంపార్టెంటే. ఈ నేపథ్యంలో భారత్ నుంచి ఇద్దరు పేసర్లు బుమ్రా, మహ్మద్ షమీ అందుబాటులో ఉండాలని బోర్డు భావిస్తోంది. కుదిరితే ఐదు మ్యాచ్ ల్లోనూ వీరు బౌలింగ్ చేయాలన టీమ్ మేనేజ్మెంట్ ఆలోచిస్తోంది. ఇప్పటికే షమీ ఫిట్నెస్ పై ఎప్పటికప్పుడు మెడికల్ టీమ్ ఫోకస్ పెడుతుండగా, బుమ్రా పై కూడా ఈ జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి అని తెలుస్తోంది. అలాగే ఐపీఎల్ 2025లో వర్క్ లోడ్ విషయంలోనే ఆయా ఫ్రాంచైజీలతో బోర్డు సంప్రదింపులు జరిపే అవకాశం ఉంది. క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఐపీఎల్ 2025 మరో రెండు వారాల్లో ప్రారంభమవనుంది. తొలి మ్యాచ్ లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్ .. ఈనెల 22న కోల్ కతా లోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా తలపడనుంది. అలాగే ఆ తర్వాతి రోజు హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో సన్ రైజర్స్ హైదరాబద్ తో , రాజస్థాన్ రాయల్స్ ఢీకొననుంది. అలాగే అదే రోజు సాయంత్రం జరిగే మ్యాచ్ లో చిరకాల ప్రత్యర్థులు చెన్నై సూపర్ కింగ్స్ తో ముంబై ఇండియన్స్ ఆడనుంది. ఇక హైదరాబాద్ మ్యాచ్ కు సంబంధించి టికెట్ల అమ్మకాలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి.



# కోహ్లీ ఐపీఎల్ టైటిల్ గెలుచుకోవాలని ఆకాంక్షిస్తున్నా


### దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్

దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్, భారత క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున కోహ్లీ ఐపీఎల్ టైటిల్ గెలుచుకోవడం, అతని అద్భుతమైన కెరీర్‌కు సరైన ముగింపు అవుతుందని అభిప్రాయపడ్డాడు. 2008లో ఐపీఎల్ ప్రారంభమైనప్పటి నుంచి కోహ్లీ బెంగళూరు ఫ్రాంచైజీతో ఉన్నాడు. కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకోవడానికి ముందు 140 మ్యాచ్‌లకు నాయకత్వం వహించాడు. మొత్తం 252 మ్యాచ్‌ల్లో అతను 8,004 పరుగులు సాధించాడు, ఇందులో 8 సెంచరీలు, 55 అర్థ సెంచరీలు ఉన్నాయి. 36 ఏళ్ల కోహ్లీ, ఇప్పటికీ ఐపీఎల్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్. శిఖర్ ధావన్ (6,769 పరుగులు) రెండో స్థానంలో ఉన్నాడు. కానీ 17 సీజన్లుగా ఆడినా ఒక్క ఐపీఎల్ ట్రోఫీ కూడా గెలవలేకపోయాడు. 2009, 2011, 2016లో రన్నరప్‌గా నిలిచింది. ఇప్పుడంటే కాకపోయినా, 2025 ఐపీఎల్ ప్రారంభానికి ముందు, కోహ్లీ టైటిల్ గెలిచే అవకాశముందనే ఆశలు ఉన్నాయి. దీనిపై డివిలియర్స్ స్పందిస్తూ, కోహ్లీ మ్యాచ్‌ను ఫినిష్ చేసే సామర్థ్యం ఉందని, ఈ సారి టైటిల్ గెలవాలని తాను కోరుకుంటున్నానని చెప్పాడు.కోహ్లీ స్ట్రైక్ రేట్‌పై విమర్శలు ఎదుర్కొంటున్నప్పటికీ, డివిలియర్స్ మాత్రం అతని బ్యాటింగ్ విధానం సరైనదేనని చెప్పాడు. "కొన్నిసార్లు పరిస్థితుల ఆధారంగా కోహ్లీ నెమ్మదిగా ఆడాల్సి వస్తుంది. అయితే, అతనికి ఎదురుగా నమ్మదగిన బ్యాటర్ ఉంటే, అతను మరింత దూకుడుగా ఆడేందుకు అవకాశం ఉంటుంది" అని పేర్కొన్నాడు."విరాట్ స్ట్రైక్ రేట్‌ను హాస్యాస్పదంగా విమర్శించారు. కానీ అతను ఇన్నింగ్స్‌ను మోస్తూ, తగిన సమయంలో వేగాన్ని పెంచాడు. అదే అతని ప్రత్యేకత," అని డివిలియర్స్ అభిప్రాయపడ్డాడు. ఈసారి ప్రదర్శన ఎలా ఉంటుందో చూడాలి. 2025 ఐపీఎల్ మార్చి 22న ప్రారంభం అవుతుంది. తమ మొదటి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్లు కోల్‌కతా నైట్ రైడర్స్‌తో తలపడనుంది. రజత్ పాటిదార్ నాయకత్వంలోని ఈ జట్టులో కోహ్లీ, మరోసారి తన కెప్టెన్సీ నైపుణ్యాన్ని నిరూపించుకుంటాడా? లేదా ఈసారి టైటిల్ గెలిచి అభిమానుల ఆశలు తీర్చుతాడా? అన్నది ఉత్కంఠ కలిగించే అంశం.

2025 కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తుది జట్టు: విరాట్ కోహ్లీ, రజత్ పాటిదార్, యశ్ దయాల్, లియామ్ లివింగ్‌స్టోన్, ఫిల్ సాల్ట్, జితేష్ శర్మ, జోష్ హేజిల్‌వుడ్, రసిఖ్ సలాం దార్, సుయాష్ శర్మ, కృనాల్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్, స్వప్నిల్ సింగ్, టిమ్ డేవిడ్, రొమారియో షెపర్డ్, నువాన్ తుషార, మనోజ్ భండాగే, ల్యాం భండాగే, జాకబ్‌దు భండాగే, జాకబ్‌డు పత్తీల్ స్వస్తిక్ చిక్కారా, అభినందన్ సింగ్, మోహిత్ రాథీ.








## మీ అంచనాలను అందుకోలేనుకుంటే నా సినిమా చూడొద్దు : నాని


నా 16ఏళ్ల సినీ కెరీర్‌లో 'దయ చేసి ఈ సినిమా చూడండి' అని నేనెప్పుడూ అడిగింది లేదు. కానీ, ఈ చిత్ర విషయంలో ఆ మాట అడుగుతున్నా. ఎందుకంటే ఇలాంటి మంచి సినిమాని ప్రేక్షకులెవరూ మిస్సవ్వకూడదని నా కోరిక. ఇది మీ అంచనాలను అందుకోలేదు అనిపిస్తే రెండు నెలల్లో విడుద కానున్న నా 'హిట్ 3'ని ఎవరూ చూడొద్దు అని నాని అన్నారు. ఆయన సమర్పణలో ప్రియదర్శి ప్రధాన పాత్ర నటించిన చిత్రం 'కోర్ట్: స్టేట్ వర్సెస్ ఎ నోబడీ'. రామ్ జగదీశ్ తెరకెక్కించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మాత. హర్ష్ రోషన్, శ్రీదేవి జంటగా నటించారు. ఈ నెల 14న థియేటర్లలో విడుదల కానుంది. శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లో జరిగిన ప్రీరిలీజ్ వేడుకలో ఈ చిత్ర ట్రైలర్‌ను నాని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకులు మోహనకృష్ణ ఇంద్రగంటి, నాగ్ అశ్విన్, ప్రశాంత్ వర్మ, శ్రీకాంత్ ఓదెల, శైలేశ్ కొలను, శౌర్యువ్ తదితరులు పాల్గొన్నారు. నాని మాట్లాడుతూ.. ఈ రోజుల్లో సినిమాల్లోకి దూరిపోయి.. అందులోని పాత్రలకు ఎమోషన్‌తో కనెక్ట్ అయిపోయి.. వాటితోపాటు నవ్వి, ఏడ్చి.. ఆ చిత్ర ప్రపంచం లోకి తీసుకెళ్లే కథలు బాగా తగ్గిపోయాయి. కానీ, అలాంటి అనుభూతిని 'కోర్ట్'తో నేను పొందగలిగా. ఇప్పుడా అనుభూతిని ప్రేక్షకులని పొందాలన్నది నా తాపత్రయం. ఎందుకంటే ఇలాంటి మంచి సినిమాని తెలుగు ప్రేక్షకులెవరూ మిస్సవ్వకూడదని నా కోరిక. అందుకే ఇంతగా బతిమలాడుతున్నా. సినిమా చూశాక ప్రతి ఒక్కరూ మంచి సినిమా చూశామనే గర్వంతో బయటకు వస్తారు. ఇది మీ అంచనాల్ని అందుకోలేదు అనిపిస్తే మరో రెండు నెలల్లో విడుదల కానున్న 'హిట్ 3'ని ఎవరూ చూడొద్దు. ఇంతకంటే బలంగా నేనేమీ చెప్పలేను. ఎందుకంటే దీనికన్నా 10రెట్లు ఎక్కువగా 'హిట్ 3'పై ఖర్చు పెట్టా. ఈ నెల 14 వరకే 'ఈ సినిమా చూడమని అందరికీ చెప్తా. ఆ తర్వాత నుంచి మీరే ఆ మాట ప్రతి ఒక్కరికీ చెప్తారు" అన్నారు.



## జటాధరలో సోనాక్షి సిన్హా

తెలుగు సినిమాల్లో నటించేందుకు బాలీవుడ్ తారలు ఆసక్తి చూపిస్తున్నారు. ప్రియాంకా చోప్రా, అలియాభట్, దీపిక పదుకొణె, జాన్వీకపూర్, అనన్యపాండే వంటి భామలు ఇప్పటికే తెలుగు సినిమాల్లో నటించి అలరించారు. ఇప్పుడు వీరి జాబితాలో సోనాక్షి సిన్హా చేరారు. డిఫరెంట్ కాన్సెప్ట్‌లతో బీటౌన్‌లో హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు సోనాక్షి. ఇటీవల 'హీరామండి'తో అల రించిన ఆమె టాలీవుడ్ ఎంట్రీకి సిద్ధమయ్యారు. సుధీర్‌బాబు హీరోగా నటిస్తోన్న 'జటాధర'తో ఆమె తెలుగులోకి అడుగుపెడుతున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్రబృందం శనివారం పోస్టర్ విడుదల చేసింది. ప్రస్తుతం ఇది ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. పాన్ ఇండియా సినిమాగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. వెంకట్ కల్యాణ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రేరణ అరోరా సమర్పణలో సుధీర్‌బాబు ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మితమవుతోంది. 'శాస్త్రీయ, పౌరాణిక అంశాల మేళవింపుతో ఈ కథను రాశారు. ఈ రెండు జానర్స్‌కు చెందిన ప్రపంచాల్ని వెండితెరపై చూస్తున్నప్పుడు ప్రేక్షకులు ఓ సరికొత్త అనుభూతి పొందుతారని సుధీర్‌బాబు తెలిపారు.





## బాధ ఇప్పటికీ ఉంది : చిరంజీవి

నేడు మహిళ దినోత్సవం సందర్భంగా మెగా ఫ్యామిలీ అంతా ఒక్కదగ్గరే చేరింది. మెగా వుమెన్స్ పేరుతో ఒక ఇంటర్వ్యూలో విడుదల కాగా.. ఈ ఇంటర్వ్యూలో మెగాస్టార్ చిరంజీవితో పాటు అతడి అమ్మ అంజనాదేవి తమ్ముడు నాగబాబు, చెల్లెల్లు పాల్గోన్నారు. ఇందులో మెగా కుంటుంబంకి సంబంధించిన ఎన్నో విషయాలను చిరుతో పాటు అంజనాదేవి తదితరులు పంచుకున్నారు. అయితే ఈ ఇంటర్వ్యూలో చిరు మాట్లాడుతూ.. తన చెల్లి చనిపోయిన క్షణం ఇప్పటికీ గుర్తుకువస్తుందంటూ ఎమోషనల్ అయ్యాడు. అమ్మకు మేము ఐదుగురు సంతానం. అయితే మరో ముగ్గురు తోబుట్టువులు నా చిన్నతనంలోనే చనిపోయారు. నాన్న ఉద్యోగంలో బిజీగా ఉన్న సమయంలో అమ్మనే ఇంట్లో అన్ని పనులు చూసుకోవడంతో పాటు గృహిణిగా అన్ని బాధ్యతలు తన మీదే ఉండేవి. దీంతో చిన్ననాటి నుంచి తనకు సాయం చేసేవాడిని. అయితే నేను ఆరో తరగతి చదువుతున్న సమయంలో నాకు రమ అనే సోదరి ఉండేది. ఒకసారి సడన్‌గా జబ్బుపడింది. దీంతో నేను అమ్మ కలిసి తనను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లాం. నాన్నకి ఈ విషయం తెలియదు. ఆసుపత్రిలో ఉండగానే రమ కన్నుమూసింది. దీంతో తనను చేతుల్లో ఎత్తుకుని ఇంటికి తీసుకెళ్లాను.

## ఫుల్‌టైమ్ టాలీవుడ్‌కి కేటాయిస్తున్న జాన్వీకపూర్

రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా ఫ్యాన్స్ తలచుకుంటే ట్రెండింగ్‌కి కొదవా అన్నట్టుంది పరిస్థితి. నిన్నటి నుంచి ఏకధమ్ ట్రెండ్ అవుతూనే ఉన్నారు జాన్వీ కపూర్. ఇంతగా ట్రెండ్ కావడానికి బర్త్ డే సెలబ్రేషన్స్ మాత్రమే రీజనా.. అంటే.. అదేంటి గురూ అలా అంటున్నారు.. నెక్స్ట్ టాలీవుడ్‌ని ఏలేది ఆ అమ్మాయే అని అంటున్నారు ఫ్యాన్స్. చుట్టమల్లే చుట్టేసింది మన జాన్వీ కపూర్. మొన్న మొన్నటిదాకా బాలీవుడ్‌కే పరిమితమైనా.. ఏనాడూ ఆమెని పొరుగమ్మాయిలా చూడలేదు మనవాళ్లు. తెలుగు సినిమాలు చేసేయ్ అమ్మా అని బుజ్జగిస్తూనే ఉన్నారు. ఆ మాటలు విన్న శ్రీదేవి తనయ దేవరతో ఎంట్రీ ఇస్తే సినిమా బ్లాక్‌బస్టర్ టాక్ తెచ్చుకుంది. దేవరలో జాన్వీని చూసి మా తంగం అనుకున్నారంతా. దేవర సెకండ్ పార్టు కోసం ఆల్రెడీ 2026లో కాల్షీట్ కేటాయించేశారు ఈ బ్యూటీ. ఇప్పుడు మాత్రం రామ్‌చరణ్ సినిమా షూటింగ్‌తో యమా బిజీగా ఉన్నారు. ఈ సినిమా నుంచి వచ్చిన జాన్వీ లుక్ అదిరిందంటున్నారు అభిమానులు. ఆర్సీ 16 షూట్ కంప్లీట్ కాగానే అల్లు అర్జున్ – అట్లీ సినిమా యూనిట్‌తో జాయిన్ అవుతారట శ్రీదేవి తనయ. ఐకాన్ స్టార్ పక్కన అద్భుతమైన రోల్ కుదిరిందంటూ హ్యాపీగా ఉన్నారట జాన్వీ. డ్యాన్సుల్లో బన్నీని ఈక్వెల్ చేయడానికి ఇప్పటి నుంచే కాసింత స్పెషల్‌గా శ్రద్ధ పెడుతున్నారట. తెలుగులో ఒకటికి మూడు సినిమాలు చేతిలో ఉన్నాయి జాన్వీకి. ముగ్గురు లీడింగ్ హీరోల మూవీస్‌లో చేస్తున్నారు. సో, అడపాదడపా బాలీవుడ్ మూవీస్ చేసినా, ఫుల్ టైమ్ తెలుగుకే అలాట్ చేసేయాలని ఫిక్స్ అయిపోయినట్టున్నారు సిల్వర్‌స్క్రీన్ తంగం.

## సినిమాలకు రాకపోయి ఉంటే.. రాజకీయాల్లోకి వచ్చేవాడిని : కిరణ్ అబ్బవరం

తాను నటుడిని కాకపోయి ఉంటే పొలిటిక్స్‌లోకి వెళ్లేవాడినని తెలిపాడు యువ నటుడు కిరణ్ అబ్బవరం. 'క' సినిమాతో సూపర్ హిట్ అందుకున్న కిరణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'దిల్ రుబా'. ఈ సినిమాకి విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తుండగా.. రవి, జోజో, జోస్, రాకేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. రుక్సర్ థిల్లాన్ కథానాయికగా నటిస్తుండగా.. మార్చి 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ప్రమోషన్స్‌కి సంబంధించి వరుస ఇంటర్వ్యూలలో పాల్గోంటున్నాడు కిరణ్. అయితే ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా తన జీవితంలోని ఆసక్తికర విషయాలను కూడా కిరణ్ తాజాగా పంచుకున్నాడు. సినిమాలకు రాకముందు జీవితంలో ఏదోకటి పెద్దగా సాధించాలనే కోరిక ఎప్పుడు ఉండేది. అందులో భాగంగానే హీరో అవ్వాలి అనుకున్నాను. అయితే నాకు రాజకీయాలు అంటే చాలా ఇష్టం. రాయాలసీమకి చెందిన వ్యక్తిగా రాజకీయాలను చిన్ననాటి నుంచి దగ్గరిగా చూశాను. ఒకవేళ నేను సినిమా హీరో కాకపోయి ఉంటే ఖచ్చితంగా రాజకీయాల్లోకి వెళ్లేవాడిని. మంచి చెడుని పక్కనపెట్టి ప్రజలతో కలవడం నాకు ఇష్టం. దాని వల్లనే నాకు రాజకీయాలపై ఆసక్తి పెరిగింది. అలాగే భవిష్యత్తులో నేను వ్యాపార రంగంలో కూడా అడుగు పెట్టాలని ప్లాన్ చేస్తున్నాను. ప్రత్యేకంగా, రాయలసీమ స్టైల్‌లోని ఆహారాన్ని అందరికీ అందించాలని కోరుకుంటున్నా. దానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఇప్పుడు చేస్తున్నాను, త్వరలోనే దాన్ని ప్రకటించనున్నాను అని కిరణ్ అబ్బవరం తెలిపారు.







## ఆ విషయంలో ఆలియాభట్ చాలా బెటర్

సినిమా ఎలా ఉన్నా.. సక్సెస్ అని చెప్పుకునే రోజులు లేవిప్పుడు. సినిమా ఫలితాన్ని నటీనటులు ఓపెన్‌గానే చెప్పేస్తున్నారు. రిలీజ్ అయిన వెంటనే వాళ్లకి రిజల్ట్ తెలిసినా బిజినెస్ పరంగా ఏవో లావాదేవీలు ఉంటాయి కాబట్టి అప్పటికైతే సైలెంట్‌గా ఉంటున్నారు. కానీ తర్వాత తర్వాత మాత్రం ఓపెన్ అయిపోతున్నారు... జిగ్రాలో ఆలియా అద్భుతంగా నటించారు. తను ఆల్ఫా లేడీ అంటూ ఈ మధ్య ఆలియా భట్‌ని తెగ పొగిడేశారు సమంత. నటన పరంగా సమంత మాత్రమే కాదు.. చాలా మంది కాంప్లిమెంట్లు ఇచ్చేశారు ఆలియాకు. కానీ, సినిమా రిజల్ట్ అనుకున్నట్టే వచ్చిందా అంటే నో.. దీని గురించి రీసెంట్‌గా మాట్లాడారు ఆలియా. జిగ్రా తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని చెప్పారు ఆలియా. దర్శకుడు వాసన్ బాలా ఎంతో కష్టపడి తీసినా, ఫలితం వేరేగా వచ్చింది.. అలాగని నిరాశపడిపోయి కూర్చోలేం కదా.. అన్నది ఆలియా చెబుతున్న మాట. అంతే కాదు.. తనకు నటనంటే ఇష్టమని, సినిమా అంటే ప్రాణమని.. అందుకే జయాపజయాలకు అతీతంగా సినిమాలు నిర్మిస్తున్నాననీ అంటున్నారు ఆల్ఫా లేడీ. ప్రస్తుతం ఆల్ఫాలో నటిస్తున్నారు ఆలియా. జయాపజయాలు ఆమెను ఏమాత్రం ప్రభావితం చేయవట. హిట్ వచ్చిందని ఖుషీ అవ్వడం, ఫ్లాప్ వచ్చిందని కుంగిపోవడం తనకు తెలియదంటారు ఈ లేడీ. ఓటమి ఎదురైనప్పుడు బాధ కచ్చితంగా ఉంటుందని, అయితే దాన్నుంచి చాలా త్వరగా బయటపడతాననీ, ఎవరైనా సరే దీన్ని ప్రాక్టీస్ చేయాలని సలహా ఇస్తున్నారు మిసెస్ రణ్‌బీర్ కపూర్ గతంతో పోలిస్తే ఇప్పుడు కాస్త స్పీడు తగ్గించారు

## పరిస్థితుల ప్రభావం అలా తప్పదు విడాకులపై స్పందించిన నిహారిక

మెగా బ్రదర్ నాగబాబు ముద్దుల కూతురు నిహారిక గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఈ అమ్మడు యాంకర్‌గా ఇండస్ట్రీకి వచ్చి ఆ తర్వాత హీరోయిన్‌గా పలు సినిమాలు చేసింది. అయితే నిహారికకి ఒక్క సినిమా కూడా మంచి హిట్ అందించలేకపోయింది. ఇక నటిగా మంచి గుర్తింపు రావడం లేదని భావించిన నిహారిక నిర్మాతగా సినిమాలు చేయడం ప్రారంభించింది. ఈ మధ్య కమిటీ కుర్రాళ్లు అనే సినిమా చేయగా, ఈ మూవీ సూపర్ హిట్ అయింది. దీంతో ఒకవైపు సినిమాలు చేస్తూనే మరోవైపు నిర్మాతగా మరి సినిమాలను కూడా నిర్మించాలని నిహారిక భావిస్తుంది. అయితే నిహారిక సినీ బ్యాక్‌గ్రౌండ్ లేని వ్యక్తి అయిన జొన్నలగడ్డ వెంకట చైతన్య అనే కుర్రాడిని వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. వీరి పెళ్లి డెస్టినేషన్ వెడ్డింగ్ పద్దతిలో చాలా అట్టహాసంగా జరిగింది. అయితే వీరి పైవాహిక జీవితం రెండేళ్లకే ముగిసిపోయిందని చెప్పాలి. పెళ్లైన రెండు సంవత్సరాలకి విడాకులు తీసుకుని ఎవరి దారులు వారు చూసుకున్నారు. విడాకుల ప్రకటన తర్వాత వీరి విడాకులకి కారణం ఏమై ఉంటుందా అని పలువురు పలు రకాల చర్చలు జరిపారు. అయితే విడాకులు తీసుకున్న అనంతరం నిహారిక తిరిగి సినిమా ఇండస్ట్రీలో బిజీగా గడుపుతుంది. హీరోయిన్‌గా మంచి హిట్ కొట్టాలనే కసితో ఉంది. తాజాగా నిహారిక తన విడాకులపై ఆసక్తికర కామెంట్స్ చేసింది. సెలబ్రిటీ హోదాతో సంబంధం లేకుండా, విడాకులు ఏ అమ్మాయికైన బాధాకరమైన అనుభవం అంటూ నిహారిక స్పష్టం చేసింది. పెళ్లి బంధంలోకి అడుగుపెట్టేటప్పుడు ఎవరు కూడా విడాకుల గురించి ఆలోచించరు. కొన్ని సార్లు కొన్ని పరిమాణాలు వేరుగా ఉండడం, పరిస్థితులు అదుపు తప్పడం వలన కష్టమైన నిర్ణయాలు తీసుకోవల్సి ఉంటుంది. జీవితంలో సవాళ్ల నుంచి చాలా నేర్చుకునేందుకు ఆస్కారం ఉందని నిహారిక పేర్కొంది. గతంలో చాలా సందర్భాల్లో విడాకుల గురించి స్పందించడానికి ఇష్టపడని నిహారిక ఇప్పుడు మాత్రం భిన్నంగా కామెంట్స్ చేసింది. ఇక నిహారిక వయస్సు 31 ఏళ్లు అని తెలుస్తుండగా, ఆమె త్వరలో రెండో పెళ్లి చేసుకునే అవకాశం ఉంది.




Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written